ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



హైదరాబాద్
5-12-2025
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 93

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





# ఆదిలాబాద్‌కు వరాల జల్లు

- ఎయిర్‌పోర్టు నిర్మించి..పరిశ్రమలు రప్పిస్తాం
- యూనివర్సిటీ ఏర్పాటుకు తక్షణ హామీ
- సిమెంట్ పరిశ్రమను తెరిపించి యువతకు ఉద్యోగాలు
- రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన
- ఆదిలాబాద్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి

ఆదిలాబాద్ జిల్లాకు సిఎం రేవంత్ రెడ్డి వరాల జల్లు ప్రకటించారు. ఎయిర్ పోర్టు, యూనివర్సిటీ, తుమ్మడిహట్టి ద్వారా నీళ్లు తీసుకొచ్చే బాధ్యత తనలదని ప్రకటించారు. ఈ క్రమంలో ఎయిర్‌పోర్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఏడాదిలోపు ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభిస్తామని వ్యాఖ్యానించారు.

**ఆదిలాబాద్,ప్రభాత సూర్య :** వరంగల్‌తో పాటు ఆదిలాబాద్‌కు అన్ని రకాల వసతులతో కూడిన ఎయిర్‌పోర్టు ఉండాల్సిందేనని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఎయిర్‌పోర్టు వస్తే ఆదిలాబాద్‌కు పరిశ్రమలు వస్తాయని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి. ఎర్రబస్సే కాదని.. ఆదిలాబాద్‌కు ఎయిర్ బస్సు కూడా

మిగతా 2లో



# బంగారం, వెండి ధరల్లో దూకుడు

గరిష్టస్థాయికి చేరుకున్న ధరల పెరుగుదల

బంగారంతో పోటీ పడుతున్న వెండి ధరలు

**న్యూఢిల్లీ, ప్రభాత సూర్య :** దేశంలో పసిడి ధరలు మళ్లీ పెరిగాయి.

2లో

# అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

**మరింతగా రూపాయి పతనం**

**రూ.90.36 వద్ద ప్రారంభమై, 90.43కు చేరిక**

**ముంబై, ప్రభాత సూర్య :** భారతదేశ చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో రూపాయి మరింతగా పతనం అయ్యింది.

# భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్‌కు చేరుకున్నారు. ఢిల్లీ సమీపంలోని ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగిన ఆయనకు ప్రధాని మోదీ స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఇద్దరు నేతలు ఒకే కారులో ప్రధాని అధికారిక నివాసానికి ప్రయాణమయ్యారు. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రెండు రోజుల పాటు ఇండియా పర్యటనకు వచ్చారు.



ఘనంగా స్వాగతం పలికిన ప్రధాని మోడీ

ఇరువురు నేతలు కలసి ప్రధాని నివాసానికి చేరిక

నేడు పలు కీలక ఒప్పందాలపై సంతకాలు

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య :** ప్రధాని నరేంద్రమోడీ ఆయనను స్వయంగా ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతించారు. పుతిన్ 23వ ఇండియా-రష్యా శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. రెండు దేశాల మధ్య రక్షణ, వాణిజ్య రంగాలలో పలు కీలక ఒప్పందాలు

- మిగతా 2వ పేజీలో




2లో

# అఖండ విడుదలపై ఆంక్షలు

మద్రాస్ హైకోర్టు ఆదేశాలు

**చెన్నై, ప్రభాత సూర్య :** నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ' సినిమా సీక్వెల్ అయిన 'అఖండ 2' విడుదలపై మద్రాస్ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది.



2లో

# నేడు ఏపీకి వెళ్లనున్న కోమటిరెడ్డి..

పవన్ కల్యాణ్‌ను కలుస్తారా? అనే దానిపై ఉత్కంఠ!

తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు చంద్రబాబుకు ఆహ్వానం

ఏపీకి బయల్దేరిన తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి

ఇటీవల పవన్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కోమటిరెడ్డి

పర్యటన నేపథ్యంలో పవన్‌తో భేటీపై నెలకొన్న ఉత్కంఠ

# గుర్తింపు కోసం నేను పనిచేయను..

రాబోయే రోజుల్లో ప్రపంచాన్ని శాసించనున్న ఎఐ

2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి ప్లాన్

**వేయికోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తాం**

**క్వాంటం టెక్నాలజీలో తెలంగాణను గ్లోబల్ లీడర్**

**నీతి ఆయోగ్ క్వాంటం సదస్సులో భట్టి, శ్రీధర్ బాబు**

2లో

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ ప్రపంచాన్ని శాసిస్తుందని డిప్యూటీ సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం



పారిశ్రామికవేత్తలకు భూములుకట్టబెట్టే కుట్రలు

బిఆర్ఎస్ రాగానే ఈ పాలసీని రద్దు చేస్తాం

ఎవరైనా పెట్టుబడి పెడితే నష్టపోక తప్పదు

జీడిమెట్ల పారిశ్రామిక కారిడార్‌ను సందర్శించచన కెటిఆర్

# హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం



**హైదరాబాద్,ప్రభాత సూర్య :** హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం

2లో

# పర్యాటక కేంద్రంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి

తద్వారా స్థానికుకలు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

ప్రజల కష్టాలు తెలిసన వ్యక్తి సిఎం రేవంత్

ఆదిలాబాద్ పర్యనటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**ఆదిలాబాద్,ప్రభాత సూర్య :** మినీ కాశ్మీర్ గా పేరొందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చెప్పారు.



2లో

## నేడు ఏపీకి వెళ్లనున్న కోమటిరెడ్డి..

తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ సమ్మిట్'కు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ఆహ్వానించేందుకు ఆయన వెళ్తున్నారు. ఇటీవల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఈ పర్యటన రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది.కొన్ని రోజుల క్రితం పవన్ కల్యాణ్ కోనసీమకు తెలంగాణ నాయకుల దిష్టి తగిలిందేమోనని వ్యాఖ్యానించారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ముఖ్యంగా మంత్రి కోమటిరెడ్డి స్పందిస్తూ, పవన్ సినిమాలను తెలంగాణలో విడుదల కానివ్వబోమని హెచ్చరించారు. ఈ ఘాటు వ్యాఖ్యల తర్వాత కోమటిరెడ్డి ఇప్పుడు ఏపీకి వస్తుండటంతో, ఆయన పవన్ కల్యాణ్‌ను కలుస్తారా? లేదా? అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.ఇదిలా ఉండగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ సమ్మిట్‌ను విజయవంతం చేసేందుకు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఇప్పటికే ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ పెద్దలను ఆహ్వానించారు. ఈ సదస్సుకు ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు లియోనెల్ మెస్సీతో పాటు పలువురు అంతర్జాతీయ ప్రముఖులు హాజరుకానున్నారని ప్రభుత్వం ప్రకటించింది.

## గుర్తింపు కోసం నేను పనిచేయను..




(మొదటి పేజీ తరువాయి)

సీఎం విక్రమార్క పేర్కొన్నారు. అయితే, తెలంగాణ 2047 నాటికి మూడు ట్రిలియన్ల ఎకానమీకి చేరుకోవాలని ప్లాన్ చేస్తున్నాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ లో నిర్వహించిన క్వాంటం పవర్డ్ ఎకానమీ స్ట్రాటజీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. క్వాంటం టెక్నాలజీ గురించి దేశం చర్చిస్తుంది.. దాని ఆవిష్కరణకి తెలంగాణను ఎంచుకున్నందుకు నీతి ఆయోగ్ కి ధన్యవాదాలు చెప్పుకొచ్చారు. డిజిటల్, టాలెంట్ కి హైదరాబాద్ కి కేంద్రంగా మారింది అన్నారు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా టెక్నాలజీని ప్రమోట్ చేసే పనిలో ఉన్నారు.. నీతి ఆయోగ్ కూడా గ్లోబల్ సమ్మిట్ లో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం.. ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ అన్ని రంగాల పెట్టుబడులు ఆహ్వానిస్తున్నాం.. యంగ్ ఇండియా స్టార్టప్ కోసం ఫండింగ్ చేయాలని నిర్ణయించాం.. 1000 కోట్ల రూపాయలతో స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని భట్టి విక్రమార్క వెల్లడించారు. 'క్వాంటం సిటీ'గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. 'క్వాంటం టెక్నాలజీ'లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా 'లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీని రూపొందించా మన్నారు. గచ్చిబౌలిలోని 'ఐఐటీ హైదరాబాద్'లో 'నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం అండ్ తెలంగాణ క్వాంటం స్ట్రాటజీని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు.

## పర్యాటక కేంద్రంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

తద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని హామీనిచ్చారు.పేదలు కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారు. గతంలో పాలించిన కేసీఆర్ పుణ్యమా అని ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా తయారైందన్నారు. రూ. 8 లక్షల కోట్ల రూపాయల అప్పుల చేస్తే.. దానికి ప్రతీ నెల ప్రజా ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తుంది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ రెండేళ్లలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు.. ఇవాళ ఆదిలాబాద్ లో రూ. 260.45 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఆదిలాబాద్ లో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ కు పునాదిరాయి వేసుకున్నాం అని జూపల్లి వివరించారు. ఆదిలాబాద్ లో ఏయిర్ పోర్టు ఏర్పాటుకు 700 ఎకరాల భూసేకరణ కోసం సీయం ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా 61 వేల ఉద్యోగాలను భర్తీ చేశాం. రానున్న రోజుల్లో మరో 40 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. చనాక- కొరాట బ్యారేజ్ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పదేండ్లలో ఒక ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేకపోయింది. చనాక -కొరాట బ్యారేజ్ పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని హామీనిచ్చారు.

## అఖండ విడుదలపై ఆంక్షలు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు ఆదేశాల మేరకు, తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ సినిమా విడుదలపై తాత్కాలిక నిషేధం విధిస్తూ డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ 'అఖండ 2' సినిమా థియేట్రికల్, డిజిటల్ విడుదలలన్నింటినీ నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. జస్టిస్ ÷ూ.ఓ. సుబ్రమన్యం మరియు జస్టిస్ అ. కుమారప్పన్ లతో కూడిన డివిజన్ బెంచ్ ఈ ఆంక్షలను విధించింది. ఈ కేసులో పిటిషనర్‌గా ఉన్న ఎరోస్ ఇంటర్నేషనల్ మీడియా లిమిటెడ్ పక్షాన కోర్టు ఈ తీర్పును ఇచ్చింది. ఎరోస్ సంస్థ ప్రధానంగా 14 రీల్స్ ప్లస్ ఎల్ఎల్‌పిపై తీవ్ర ఆరోపణలు చేసింది.సినిమా నిర్మాతలు తమకు చెల్లించాల్సిన ?28 కోట్లు చెల్లించకుండానే సినిమాను విడుదల చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఎరోస్ ఆరోపించింది. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ కు అనుబంధ సంస్థ అయిన 14 రీల్స్ ప్లస్ ఎల్ఎల్‌పి సినిమా విడుదల ఎ÷-లాన్ చేసిందని ఎరోస్ వాదించింది. ఎరోస్ ఇంటర్నేషనల్ తరపున సీనియర్ కౌన్సిల్‌లు తమ వాదనలు వినిపించారు. డివిజన్ బెంచ్ ఆదేశాల ప్రకారం, కోర్టు తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు 'అఖండ 2' సినిమాను ఏ రూపంలోనూ విడుదల చేయడం అసాధ్యం అని అంటున్నారు.

# ఆదిలాబాద్‌కు వరాల జల్లు



తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఆదిలాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. అనంతరం ప్రసంగించారు. ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత నేనే తీసుకుంటానని చెప్పుకొచ్చారు. ఎర్రబస్సు రావడమే కష్టమనుకున్న ఆదిలాబాద్‌లో ఎయిర్ బస్‌ను దించి.. పరిశ్రమలు తీసుకొచ్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏడాది తిరిగేలోపు ఆదిలాబాద్‌లో విమానాశ్రయం నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదిలాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల విలువైన అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేసిన అనంతరం స్థానిక ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంటోంది. సంక్షేమం-అభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందుకెళ్తున్నాం. రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. చిన్న వయసులోనే నాకు గొప్ప అవకాశం దక్కడం.. ప్రజల దీవెన, దేవుడి సంకల్పం. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నాం. గత ప్రభుత్వం పదేళ్లపాటు విపక్ష ఎమ్మెల్యేలను ప్రభుత్వ కార్యక్రమాలకు కూడా అనుమతించలేదు. ఎమ్మెల్యేలను కూడా సచివాలయంలోకి రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాన్ని గత పదేళ్లలో చూశాం. ఏ ఆశయంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారో.. గత పదేళ్లలో అది నెరవేరలేదు. రాష్ట్ర అభివృద్ధికి తెలంగాణ రైజింగ్-2047 డాక్యుమెంటరీ రూపొందించాం. పెట్టుబడులు సాధించే లక్ష్యంతో ఈనెల 8, 9న గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నాం అని అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంద్రవెల్లి స్ఫూర్తిగానే గత ప్రభుత్వంపై నేను పోరాటం ప్రారంభించానని అన్నారు. అధికారంలోకి రాగానే ఇంద్రవెల్లి అమరుల స్థూపం పర్యాటకంగా అభివృద్ధి చేసే దస్త్రంపై సంతకం పెట్టాను. ఆదిలాబాద్‌కు సాగునీరు అందేలా ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును వైఎస్ఆర్ చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును పక్కకు పెట్టి రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. మూడేళ్లకే కాళేశ్వరం కూలింది. ప్రజల సొమ్ము దోచుకుని అక్రమ సొమ్ము కోసం ఇవాళ ఆ కుటుంబంలో గొడవలు పడుతున్నారు. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును తుమ్మిడిహెట్టి వద్దే నిర్మించి ఆదిలాబాద్‌కు నీరు ఇస్తాం. ఎన్నికల

ఉత్సవం పూర్తి కాగానే మరో 40వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని సీఎం హామీ ఇచ్చారు.తమ్మిడిహట్టి దగ్గర ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కట్టితీరుతామని స్పష్టం చేశారు.ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి తానే వస్తానని తెలిపారు. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయని వివరించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఇంద్రవెల్లిని పర్యాటక కేంద్రంగా మారుస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఆదిలాబాద్‌కు మళ్లీ వస్తానని.... రోజంతా సమస్యలపై సమీక్షిస్తానని తెలిపారు. ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్‌లో ఆదిలాబాద్ అభివృద్ధి చెందుతోందని వివరించారు.

## హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ భారీ భూ కుంభకోసం

రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు. రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు.

## బంగారం, వెండి ధరల్లో దూకుడు

మంగళవారం కాస్తంత తగ్గిన ధరలు మళ్లీ విజృంభిం చాయి. వెండి ధర కూడా రికార్డు స్థాయికి చేరింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ నెమ్మదిస్తున్న వైనం, ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు కోతపై అంతకంతకూ పెరుగుతున్న ఆశలు గోల్డ్‌కు డిమాండ్ మరింతగా పెరిగేలా చేస్తున్నాయి. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, భారత్‌లో గురువారం ఉదయం 6.30 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,590గా ఉంది. నిన్నటి రేట్‌తో పోలిస్తే ఇది రూ.720 అధికం. 22 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ రేట్ కూడా రూ. 650 మేర పెరిగి రూ.1,19,710కు చేరుకుంది. ఇక పారిశ్రామిక డిమాండ్ అధికంగా ఉండటంతో వెండి ధరలూ రికార్డు స్థాయిని తాకాయి. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,91,100 వద్ద జీవితకాల గరిష్ఠానికి చేరింది. ఏడాదిలో ఇప్పటివరకూ బంగారం ధరలు 40 శాతం మేర పెరిగాయని పరిశీలకులు చెబుతున్నారు.

# భారత్ చేరుకున్న రష్యా అధ్యక్షుడు పుతిన్

జరిగే అవకాశం ఉంది. ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభానికి కొన్ని నెలల ముందు 2021 డిసెంబరులో పుతిన్ చివరిసారి ఢిల్లీలో పర్యటించారు. ఆ తర్వాత ఆయన మన దేశానికి రావడం ఇదే తొలిసారి. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అదనపు సుంకాలు అమలు చేస్తున్న వేళ ఈ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. పుతిన్ కు ప్రధాని మోదీ ప్రైవేటు విందు ఇవ్వనున్నట్లు సమాచారం. శుక్రవారం ఇరునేతలు ఇండియా-రష్యా 23వ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా పలు రక్షణ, వాణిజ్య ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. భారత్‌తో సంబంధాలు, సహకారాన్ని మరింత పెంపొందించుకోవడానికి రష్యా ఎదురు చూస్తోందని పుతిన్ ఇప్పటికే తెలిపారు. ఇంధనం, పరిశ్రమలు, అంతరిక్షం తదితర రంగాల్లో అనేక ఉమ్మడి ప్రాజెక్టులు పూర్తి చేసుకోవడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారత్ నుంచి దిగుమతులు మరింత పెంచుకునే అంశంపైనా చర్చలు జరపనున్నట్లు వెల్లడించారు. గురువారం వ్లాదిమిర్ పుతిన్ పాలం వైమానిక దళ స్టేషన్‌లో దిగగా ప్రధాని మోదీ ఆయనకు స్వాగతం పలికారు. శుక్రవారం ఉదయం 11.00: పుతిన్ రాష్ట్రపతిని కలిసేందుకు రాష్ట్రపతి భవన్‌కు



వెళతారు. ఉదయం 11.30కు రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తారు.ఉదయం 11.50: నరేంద్ర మోదీతో సమావేశం.మధ్యాహ్నం 1.50: హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త విలేకరుల సమావేశం ఉంటుంది. సాయంత్రం 7.00 గంటలు: పుతిన్ రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అవుతారు.రాత్రి 9.00 గంటలకుఆయన తన పర్యటనను ముగించుకుని భారతదేశం నుండి బయలుదేరుతారు. పుతిన పర్యటన సందర్భంగా ఢిల్లీలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# అంతర్జాతీయ పరిణామాల ప్రభావం

(మొదటి పేజీ తరువాయి)

తాజాగా గురువారం ఉదయం డాలర్‌తో పోలిస్తే 28 పైసలు తగ్గి, ఆల్ టైమ్ కనిష్ట స్థాయి 90.43కి చేరింది. ఫారిన్ ఎక్స్ఛేంజ్ మార్కెట్లో రూ.90.36 వద్ద ప్రారంభమై, కనిష్ట స్థాయి 90.43ని తాకింది. రూపాయి పడిపోవడం దిగుమతులను మరింత ఖరీదైనదిగా మారనున్నది. ఇది దేశంలో ధరల పెరుగుదలకు దారితీస్తుందని ఆర్థికవేత్తలు అభిప్రాయపడ్డారు. రూపాయి విలువ మరింతగా పతనం చెంది 91కి చేరుకుంటుందని వారు పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల ప్యానెల్ వడ్డీ రేటుపై నిర్ణయాన్ని శుక్రవారం ప్రకటించనున్నారు.అంతర్జాతీయ విపణిలో దేశీయ కరెన్సీ రూపాయి పతనం కొనసాగుతూనే ఉంది. భారత్-అమెరికా డీల్‌పై అనిశ్చితులు, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి కారణాలతో రూపాయి మారకం విలువ నానాటికీ క్షీణిస్తోంది. గురువారం నాటి ట్రేడింగ్‌లో ఒక దశలో డాలర్‌తో పోలిస్తే మన కరెన్సీ విలువ ఏకంగా 28 పైసలు పడిపోయి 90.43 వద్ద సరికొత్త జీవనకాల కనిష్ఠానికి పడిపోయింది.క్రితం సెషన్‌లో రూపాయి విలువ 90.15 వద్ద ముగిసిన సంగతి తెలిసిందే. ఈ క్షీణత మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని, రూపాయి విలువ 90.70-91 మార్క్‌ను తాకనుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కొన్ని నెలలుగా భారత ఈక్విటీ, డెట్ మార్కెట్ల నుంచి విదేశీ మదుపర్లు పెట్టుబడులను వెనక్కి తీసుకుంటుండ టంతో, డాలర్లకు గిరాకీ పెరిగి రూపాయి .

# కార్మికులకు వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్స్
# రద్దు అయ్యే వరకు పోరాటం

## లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వాన్నికి గుణపాఠం తప్పదు
## సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి
## డిసెంబర్ 7న మెదక్ లో కార్మిక ప్రదర్శన - బహిరంగ సభ
## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్
## పాశమైలారం పారిశ్రామిక వాడలో CITU 2కే రన్




**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 4:** కార్మికులకు వ్యతిరేకమైన 4 లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు పోరాటం ఆగదని, లేనిపక్షంలో బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అతిమేల మానిక్ అన్నారు.సిఐటియు తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలు మెదక్ పట్టణంలో డిసెంబర్ 7 నుండి 9 వరకు జరగతున్న సందర్భంగా పాశమైలారం పారిశ్రామిక వాడలో సిఐటియు ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించడం జరిగింది.. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు అతిమేల మానిక్ 2కే రన్ ను జెండా ఊపి ప్రారంభించారు. కిర్బీ చౌరస్తా నుండి బిపిఎల్ వరకు రన్ జరిగింది.ఈ సందర్భంగా అతిమేల మానిక్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్ తో కార్మికులు బానిసలుగా మారుతారని అన్నారు. కార్మికుల హక్కులపై మోడీ ప్రభుత్వం కత్తి పెట్టి సవారిచేస్తుందని అన్నారు. కార్మికులకు వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. లేబర్ కోడ్స్ ను కార్మికులు ఐక్యంగా ప్రతిఘటించాలని అన్నారు.సిఐటియు రాష్ట్ర మహాసభల్లో 33 జిల్లాల నుండి కార్మిక పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న ప్రతినిధులు పాల్గొంటున్నారని అన్నారు. డిసెంబర్ 7న జరిగే కార్మిక ప్రదర్శన బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, అఖిలభారత అధ్యక్షురాలు డాక్టర్ హేమలత, ప్రధాన కార్యదర్శి తపన్సేన్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పాల్గొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళిక రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ మహాసభలను కార్మికులు ఉద్యోగులు జయప్రదం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వరరావు, నాయకులు రాజు తలారి శ్రీనివాస్ వెంకటేష్ శేఖర్ రెడ్డి నాగరాజు నవీన్ ప్రవీణ్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హిల్ట్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం

- తెలంగాణను దోచుకుంటున్న దండుపాళ్యం ముఠా
- దేశ చరిత్రలోనే అతిపెద్ద రియల్ఎస్టేట్ కుంభకోణం.
- రైతులకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలి
- మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- పాశమైలారం పారిశ్రామికవాడలో బీఆర్ఎస్ నేతల పర్యటన





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 4:** హిల్ట్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. హైదరాబాద్ మహానగర ప్రాంతంలో హిల్ట్ ప్రాజెక్ట్ పేరుతో రూ.5 లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను ప్రైవేట్ వ్యక్తులకు బదిలీ చేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రను అడ్డుకునేందుకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ఆదేశాల మేరకు పటాన్‌చెరు నియోజకవర్గంలోని పాశమైలారం పారిశ్రామికవాడలో బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రత్యేక పర్యటన నిర్వహించారు. గురువారం పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పర్యటనలో మాజీమంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మనిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ బెవరేజెస్ చైర్మన్ దేవి ప్రసాద్, మాజీ ఎస్టీ,ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోల్ల శ్రీనివాస్ లు పర్యటించారు. తమ చేతుల్లో తెలంగాణను దోచుకుంటున్న దండుపాళ్యం ముఠాఅంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ హిల్ట్ పాలసీ రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ పటాన్‌చెరు ప్రాంతంలో మొత్తం 1,188 ఎకరాలు, పాశమైలారం పారిశ్రామికవాడలో 1,495 ఎకరాలు, మొత్తం కలిపి 2,708 ఎకరాల పారిశ్రామిక భూములను హిల్ట్ పేరిట మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రయోజనాలను నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా హిల్ట్ పాలసీని తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది దేశ చరిత్రలోనే అతిపెద్ద రియల్ఎస్టేట్ కుంభకోణమని పేర్కొన్నారు. పటాన్‌చెరు, పాశమైలారం పరిశ్రమలను తరలిస్తే వేలాది మంది కార్మికులు నిరుద్యోగులవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. కాలుష్య రహిత పరిశ్రమలపైనా ప్రభుత్వం బలవంతపు తరలింపులకు సిద్ధమవుతోందని విమర్శించారు. హిల్ట్ పాలసీ అమలు చేస్తే బీఆర్ఎస్ పార్టీ పెద్దఎత్తున ప్రజా ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం హిల్ట్ పాలసీపై పట్టుబడితే ఆదిలో రైతుల నుంచి రూ.3,000 ఎకరాకు కొనుగోలు చేసిన భూముల్లో కనీసం 50% రైతులకు తిరిగి ఇవ్వాలని అన్నారు. ఇంకా కోర్టుల్లో న్యాయం కోసం పోరాడుతున్న రైతులకు ప్రాధాన్యతతో పరిష్కారం ఇవ్వాలని తెలిపారు. లేకపోతే ఆ భూములను ప్రజల ప్రయోజనాల కోసం ప్రభుత్వం పూర్తిగా అభివృద్ధి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ బాల్ రెడ్డి, తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి

### ఎస్సీ కాలనీ నుంచి అనూహ్య స్పందన

### ఇంటింటికి తిరుగుతూ బొట్టుపెట్టి ఓటుని అభ్యర్థించిన రావుల స్వప్న-రమేష్

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గట్టుపల్ ప్రభాత సూర్య డిసెంబర్04:గట్టుపల్ మండల పరిధిలోని వెల్మకన్నె గ్రామంలో బిజెపి, సిపిఐ తెలుగుదేశం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రావుల స్వప్న-రమేష్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా స్థానిక సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో పూజలు నిర్వహించిన తర్వాత మొదటి వార్డు ఎస్సీ కాలనీలో వార్డ్ అభ్యర్థితో కలిసి నాయకులు గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను కావాలంటే గెలిపించాలని సర్పంచ్ అభ్యర్థి స్వప్న ఓట్ ని అభ్యర్థించారు. ఎస్సీ కాలనీలో మహిళల దగ్గర నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి స్వప్న మాట్లాడుతూ మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని ఆదర్శంగా తీసుకొని అతని ఆశీస్సులతో అభివృద్ధి పథంలో వెల్మకన్నె గ్రామాన్ని అగ్రగామిగా నిలుపుతానని, ప్రభుత్వ చేపట్టిన సంక్షేమ పథకాలను గ్రామంలో అమలు చేస్తూ, గ్రామానికి అవసరమైన అభివృద్ధి ప్రణాళికలను గ్రామ ప్రజల సూచనతోటి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తానని అన్నారు. చదువుకున్న వ్యక్తిగా నాకు ఓటు వేసి గెలిపించగలరని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మద్దతిచ్చిన వివిధ పార్టీ నాయకులు, మహిళలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు..

### పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్....

### రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్.




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ లోగల నేతాజీనగర్ లో శ్రీశ్రీశ్రీ దత్త జయంతి ని పురస్కరించుకుని శ్రీసాయి బృందావన క్షేత్రంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన దత్త జయంతి వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ . ఆలయ పండితులు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ని, రాగం అనిరుధ్ యాదవ్ ని పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం కార్పొరేటర్ సాయిబాబా వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బాబా వారి కృపకు పాత్రులయ్యారు. అనంతరం దత్తాత్రేయ జయంతి వేడుకల్లో భాగంగా అభిషేకాలు, గణపతి, నవగ్రహ, రుద్రహెూ మాలను నిర్వహించారు. రాష్ట్ర యువజన నాయకులు రాగం అనిరుధ్ యాదవ్ భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దత్తాత్రేయుడు అత్రి మహర్షికి జన్మించి ముని బాలకుడు అనిపించినా దత్త మహర్షికి ఉన్న జ్ఞానం అపారమని, సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు అయినందు వల్ల గురువుగా భావిస్తామని అన్నారు. ప్రజలందరిపై ఆ గురుదత్త ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ పండితులు రాఘవేంద్ర శర్మ, రాష్ట్ర యువజన నాయకులు రాగం అభిషేక్ యాదవ్, రాష్ట్ర బీసీ కులాల ఐక్యవేదిక సంఘ అధ్యక్షులు భేరి రాంచందర్ యాదవ్, స్వరూప, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ పదవి కోసం కుటుంబ పోటీ

### ఒకే కుటుంబం నుంచి బరిలో ముగ్గురు

**జగిత్యాల,ప్రభాత సూర్య :** తెలంగాణలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చిత్ర, విచిత్ర సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఓ గ్రామంలో సర్పంచ్ బరిలో తల్లి, కూతుర్లు పోటీ చేస్తుండగా మరో చోట అన్నా, చె÷-లలెలు పోటీ చేస్తుండడంతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు మరింత రసవత్తరంగా మారుతున్నాయి. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం తిమ్మయపల్లిలో తల్లి, కూతురు పోటీ చేస్తుండగా గుమ్లాపూర్ లో సొంత అన్నా, చె÷-లలెలు సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచారు. అయితే, సర్పంచ్ ఎస్సీ జనరల్ కు ముగ్గురు అభ్యర్థులు పోటీలో నిలిచారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు బరిలో నిలబడ్డారు. తెడ్డు శివకుమార్ తో పాటు సొంత చెల్లెలు రౌట్ల స్రవంతి, స్రవంతి పెద్ద నాన్న కుమారుడు తెడ్డు రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఇక, సర్పంచ్ స్థానానికి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పోటీ చేస్తుండగా సర్పంచ్ పదవి ఎవరిని వరించబోతుందని జిల్లా ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. కాగా, రౌట్ల స్రవంతికి బీఆర్ఎస్ పార్టీ మద్దతు పలుకుతుండగా ఆమె అన్న తెడ్డు శివకుమార్ స్వతంత్ర అభ్యర్థిగా, పెద్ద నాన్న కుమారుడు తెడ్డు రమేష్ కు కాంగ్రెస్ పార్టీ మద్దతు పలుకుతున్నట్లు తెలిపారు.

# ఇండిగో విమానానికి బాంబు బెదరింపు

### హైదరాబాద్ విమానం అహ్మదాబాద్‌కు మళ్లింపు

**హైదరాబాద్,ప్రభాత సూర్య:** షార్జా నుండి హైదరాబాద్‌కు వస్తున్న ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు రావడంతో విమానాన్ని అత్యవసరంగా అహ్మదాబాద్‌కు మళ్లించారు. ఈ సంఘటన ప్రయాణికులలో, విమానాశ్రయ అధికారులలో కలకలం సృష్టించింది. ఇండిగో విమానానికి సంబంధించిన అధికారులకు ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు అందింది. విమానంలో మానవ ఐఈడీ ఉన్నట్లుగా ఈ మెయిల్ ద్వారా బెదిరించినట్లు తెలిసింది. బెదిరింపు రాగానే అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, విమానాన్ని దాని గమ్యస్థానం హైదరాబాద్‌కు కాకుండా అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్ళించారు. అహ్మదాబాద్‌లో విమానం ల్యాండ్ అయిన వెంటనే, ప్రయాణికులందరినీ సురక్షితంగా కిందకు దించారు. అనంతరం భద్రతా సిబ్బంది బాంబు స్క్వాడ్‌తో కలిసి విమానంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇటీవల కాలంలో ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు రావడం ఇది రెండవసారి. గతంలో, కువైట్ నుండి హైదరాబాద్‌కు రావాల్సిన మరో విమానానికి బాంబు బెదిరింపు కాల్స్ రావడంతో, ఆ విమానం ఉదయం 7:45 గంటల ప్రాంతంలో ముంబై ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. అప్పుడు కూడా ప్రయాణికులను దించి, బాంబు డిస్పోజల్ బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాయి.



# రాళ్లకత్వా, దాది గూడెం ప్రజల్ని మోసం చేస్తున్న ప్రభుత్వం

- దొంగ చాటున మైనింగ్ శాఖ ఏడి తో సర్వే చేస్తున్న ఉదంతం
- ప్రశ్నించిన రాళ్లకత్వ, దాదిగూడెం గ్రామ రైతులు, ప్రజలు
- జిన్నారం తహశీల్దార్ ఆదేశాల మేరకు సర్వే నిర్వహించాం
- తప్పించుకొని వెళ్లిపోయిన మైనింగ్ శాఖ అధికారులు
- రైతులకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమన్న గ్రామ ప్రజలు



**ప్రభాతసూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 4 :** జిన్నారం మున్సిపాలిటీలో మైనింగ్ వివాదం చోటు చేసుకుంది. సంగారెడ్డి జిల్లా మైనింగ్ ఎడి అధికారి డిజిటల్ సర్వే పరికరాలతో సర్వే నంబర్ 829లో సర్వే చేయడానికి వచ్చారు. ఈ స్థలం అంతయ్య చెరువుకు ఆనుకుని ఉంది. దీంతో రైతుల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. చుట్టుపక్కల రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సర్వే చేయడానికి, రావడాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఎమ్మార్వో ఈ స్థలాన్ని సర్వే చేయమని పంపారని అధికారులు చెప్పడంతో రైతులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాళ్లకత్వ గ్రామానికి చెందిన రైతులు గత రెండు, మూడు సంవత్సరాలుగా హైకోర్టు, మైనింగ్ కోర్టుల చుట్టూ తిరుగుతూ తమ పొలాలను కాపాడుకోవడానికి పోరాడుతున్నారు. ఈ విషయం అధికారులకు తెలియదా అని ప్రశ్నించారు. కంకర క్వారీలకు, మైనింగ్ మాఫియా యజమానులకు రైతుల భూములు అప్పగించడానికి ఈ సర్వే చేస్తున్నారని రైతులు సంగారెడ్డి జిల్లా మైనింగ్ అధికారులను నిలదీశారు. రైతుల తీవ్ర నిరసనతో మైనింగ్ ఎడి అధికారులు అక్కడి నుండి మెల్లిగా వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో దాదిగూడెం, రాళ్లకత్వ గ్రామాల రైతులు పాల్గొన్నారు. రైతులు తమ భూములను మైనింగ్ కార్యకలాపాల నుండి రక్షించుకోవడానికి చేస్తున్న పోరాటంలో భాగంగా ఈ సర్వేను అడ్డుకున్నారు. తమకు సమాచారం ఇవ్వకుండా, తమ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా సర్వే చేయడంపై వారు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

## పంచాయితీ రిజర్వేషన్లపై జోక్యం చేసుకోం

### పిటిషన్లపై విచారణలో హైకోర్టు స్పష్టీకరణ

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేమని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల పక్రియలో జోక్యం చేసుకోలేమని ధర్మాసనం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారన్న పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచి రిజర్వేషన్లు కేటాయించడం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికల నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## ఆదిలాబాద్‌కు విమానాశ్రయం అదృష్టం

### సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన పాయల శంకర్

**ఆదిలాబాద్, ప్రభాత సూర్య :** ఆదిలాబాద్ కు విమానాశ్రయం కావాలని గతంలో సిఎం రేవంత్ రెడ్డిని తాను అడిగానని బిజెపి ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కేంద్రం మంజూరు చేస్తే.. కావాల్సిన సహకారం అందిస్తానని సిఎం అన్నారని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాను దత్తత తీసుకున్న సిఎం కు ధన్యవాదాలు తెలియజేశారు. ఆదిలాబాద్ లో సిఎం పర్యటించారు. ఇందిరా ప్రియదర్శిని మైదానంలో బహిరంగసభ నిర్వహించారు. రూ. 18.7 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు రేవంత్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాయల్ శంకర్ మీడియాతో మాట్లాడుతూ..ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్తే అంగీకరించారని, విమానాశ్రయానికి వెంటనే 800 ఎకరాల భూసేకరణకు సిఎం ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. మాజీ సిఎం కెసిఆర్ ప్రభుత్వం ఆదిలాబాద్ విమానాశ్రయానికి భూమి ఇచ్చేందుకు ముందుకు రాలేదని విమర్శించారు. నియోజక వర్గం అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా సిఎం ను కలుస్తానని చెప్పారు. చనాఖా- కొరాట ప్రాజెక్టుకు పెండింగ్ నిధులు విడుదల చేయాలని, సోయాబీన్ పంటను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని అన్నారు. ఆదిలాబాద్ కు యూనివర్శిటీ మంజూరు చేయాలని రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నానని పాయల్ శంకర్ తెలియజేశారు.

# అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులు ప్రతి పైసా లెక్క చూపాలి

### ప్రచార ఖర్చుల పూర్తి రికార్డులతో హాజరు కావాలి .. :సంగారెడ్డి జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకుడు రాకేష్





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 4 :** ఎన్నికలలో పోటీచేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసా నమోదు చేయాలనీ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు పూర్తి ఖర్చుల రికార్డులతో వ్యయ పరిశీలకుల పరిశీలనకు మూడుసార్లు హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. రెండవ విడత ఎన్నికలు జరుగనున్న అందోల్, చౌటకూర్, పుల్కల్, వట్పల్లి, రాయికోడ్, ఝరాసంగం, జహీరాబాద్, మొగుడంపల్లి, కోహిర్, మునిపల్లి మండలాలకు సంబంధించి డిసెంబర్ 8 న మొదటి విడత, డిసెంబర్ 10న రెండవ విడత, డిసెంబర్ 12న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలిస్తారని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో మూడవ విడత ఎన్నికలు జరుగనున్న కల్హేర్, కంగ్టి, మనూర్, నాగల్ గిద్ద, నారాయణఖేడ్, నిజాంపేట్, సిర్గాపూర్, న్యాల్కల్ మండలాలకు సంబంధించి డిసెంబర్ 11 న మొదటి విడత, 13న రెండవ విడత, 15న మూడవ విడత గా మూడుసార్లు అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలిస్తారని పేర్కొన్నారు. ఆయా తేదీలలో సంబంధిత మండల పరిషత్ అధికారి కార్యాలయంలో ఉదయం 10 నుండి 5 గంటల మధ్య ఎన్నికల ఖర్చుల రికార్డులను పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల వ్యయ పరిశీలనకు హాజరుకాని అభ్యర్థికి నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. నోటీసులకు సరియైన సంజాయిషీ లేనట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. అభ్యర్థులు లేదా వారి ప్రతినిధులు ఎన్నికల ఖాతా నిర్వహణ రిజిస్టర్లు, సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదీలలో తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. 2011 జనాభా లెక్కల మేరకు 5 వేలకు పైగా జనాభా గల గ్రామపంచాయతీ లలో సర్పంచి అభ్యర్థి గరిష్ట వ్యయ పరిమితి రెండు లక్షల 50 వేలు కాగా, వార్డు మెంబర్లకు 50 వేల వ్యయ పరిమితి గలదని , 5 వేల లోపు జనాభా గల గ్రామపంచాయతీలకు సర్పంచ్ అభ్యర్థికి గరిష్ట వ్యయపరిమితి 1.5 లక్షలు, వార్డ్ మెంబర్ కు 30 వేలు అని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచార నిమిత్తం ఉపయోగించే వాహనాలకు స్థానిక తహసిల్దార్ దగ్గర అనుమతి పొందాలని , అనుమతి లేకుండా వినియోగించినట్లయితే ఎన్నికల నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎన్నికలలో ఖర్చు చేసే ప్రచార ఖర్చులకు సంబంధించి ప్రతి పైసాను తమ ఖర్చుల ఖాతాలో చూపించాలని ఆయన సూచించారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలి






### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 4: గ్రామపంచాయతీ ఎన్నికలు పూర్తయ్యే:** వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసీసీ) పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని జిల్లాల కలెక్టర్ల కు సూచించారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుమిదిని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన స్టేజ్ టు, జోనల్ ఆఫీసర్ల శిక్షణ తరగతులు, సర్వీస్ ఓటర్లు ,పోస్టల్ బ్యాలెట్ కు ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికలు ముగిసే వరకు అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. అన్ని నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలోగ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో ఆయా ఏర్పాట్లను జాగ్రత్తగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏం.సి.సి. కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని, ఎన్నికల నిబంధనలు అన్ని పాటిస్తున్నట్లు కమిషనర్ కు వివరించారు. అన్ని పనులు సజావుగా జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, డీఈవో వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## ఆదాలాబాద్‌కు ఇక మహర్దశ

### సిఎం హామీతో మారనున్న ముఖచిత్రం.. మంత్రి వివేక వెంకటస్వామి

**ఆదిలాబాద్, ప్రభాత సూర్య :** సిఎం రేవంత్ రెడ్డి హామీలతో ఆదిలాబాద్ రూపురేఖలు మారనున్నాయని మంత్రి వివేక్ అన్నారు. అలాగే రాష్ట్రంలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 95 శాతం స్థానాల్లో విజయం సాధిస్తారని, ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి పరాభవం తప్పదని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి అన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు వాటిని పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందన్నారు. ఆదిలాబాద్ సిఎం సభలో పాల్గొన్న అనంతరం ఆయన తనను కలిసిన విలేకర్లతో మాట్లాడారు. ఆదిలాబాద్‌కు ఎయిర్‌పోర్టు, విశ్వవిద్యాలయం రావడం ప్రజాప్రభుత్వం విజయమని అన్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తున్నామన్నారు. సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ, నూతన రేషన్ కార్డులు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ ఎన్నికల్లో వీటినే ప్రచారాస్త్రాలుగా నాయకులు ఉపయోగించాలని సూచించారు. అనంతరం పంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. సింగరేణిలో కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించి తమ ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. మందమర్రి ఏరియాలోని ఆర్‌కే ఓసీ విస్తరణతో ఏరియాకు భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఓసీ విస్తరించే ప్రాంతాల్లో ప్రజల డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలన్నారు. సింగరేణిలో నాలుగు బొగ్గు బ్లాకులకు సంబంధించి ఒరిస్సా తరహాలోనే వేలం పాటంలో దక్కించుకోవాలని కోరుతున్నామని తెలిపారు.



## చలాన్లపై రాయితీ వార్తల ప్రచారం

### అలాంటిదేమీ లేదని ఖండించిన ట్రాఫిక్ విభాగం

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ట్రాఫిక్ చలాన్లపై భారీ తగ్గింపుల పేరుతో తిరుగుతున్న ఈ ప్రచారం మొత్తం ఫేక్ అని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. పెండింగ్ చలాన్లు క్లియర్ చేసేందుకు ఇది మంచి అవకాశం అనుకుంటున్న వాహనదారులు అసత్య సమాచారానికి గురికావద్దని విజ్ఞప్తి చేశారు. ఇటీవలి రోజుల్లో ఇంటర్నెట్‌లో డిసెంబర్ 13న చలాన్లపై పూర్తి రాయితీలు ఇస్తున్నారంటూ వేగంగా ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో పోలీసులు తమ అధికారిక ట్విట్టర్ ద్వారా స్పష్టతనిచ్చారు. ఆ తేదీన ఎలాంటి లోక్ అదాలత్ నిర్వహించడంలేదని, చలాన్లపై రాయితీలకు సంబంధించిన ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ ఇప్పటివరకు జారీ కాలేదని తెలిపారు. ప్రజలు ఇలాంటి తప్పుడు పోస్టులను నమ్మకుండా, మరెవరికి పంపకుండా జాగ్రత్తపడాలని సూచించారు. ఇక తరచూ చలాన్లపై డిస్కౌంట్లు ప్రకటించడం సరికాదని, అలాంటి రాయితీలు వాహనదారుల్లో భయం తగ్గించి నిబంధనల ఉల్లంఘనలు పెరిగే అవకాశముందని హైకోర్టు ఇప్పటికే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ట్రాఫిక్ చలాన్లపై ఎలాంటి రాయితీ లేదు. పెండింగ్ చలాన్ల గురించి నమ్మకమైన, అధికారిక సమాచారం కోసం మాత్రమే పోలీసుల వెబ్‌సైట్‌లు, యాప్‌లను వినియోగించాలని

# ఇక మహీంద్రా ఇన్సూరెన్స్..!




న్యూఢిల్లీ: వ్యాపార దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా (ఎంఅండ్‌ఎం) తాజాగా బీమా రంగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. జీవిత బీమాకు సంబంధించి కెనడాకు చెందిన మాన్యులైఫ్‌తో కలిసి జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు వెల్లడించింది. ఇందులో రెండు సంస్థలకు చెరి 50 శాతం వాటాలు ఉంటాయి. దానికి తగ్గట్లుగా చెరి రూ. 3,600 కోట్లు చొప్పున మొత్తం రూ. 7,200 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నాయి. ప్రాథమికంగా తొలి అయిదేళ్లలో రెండు సంస్థలు చెరో రూ. 1,250 కోట్లు పెట్టుబడి పెట్టనున్నాయి. రాబోయే పదేళ్లలో రూ. 18,000 కోట్లు%-%రూ. 30,000 కోట్ల వేల్యుయేషన్ స్థాయికి వ్యాపారాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మహీంద్రా గ్రూప్ సీఈవో అనీష్ షా తెలిపారు. మహీంద్రా ఫైనాన్స్ నుంచి ఎంఅండ్‌ఎంకి అందే డివిడెండ్‌ను కొత్త వ్యాపారంలోకి ఇన్వెస్ట్ చేయనున్నట్లు చెప్పారు. దేశీయంగా ఇప్పటికీ బీమా కవరేజీ అత్యంత తక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ పరిశ్రమ వృద్ధికి గణనీయంగా అవకాశాలు ఉన్నట్లు షా తెలిపారు. అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న బీమా పరిశ్రమల్లో ఒకటైన భారత్ మార్కెట్లో ఎంట్రీ తమకు కీలక మైలురాయని మాన్యులైఫ్ ప్రెసిడెంట్ ఫిల్ విదరింగ్టన్ తెలిపారు.

వచ్చే రెండు, మూడు నెలల్లో లైసెన్సు కోసం బీమా రంగ నియంత్రణ సంస్థకు దరఖాస్తు చేసుకోనున్నట్లు షా చెప్పారు. జాయింట్ వెంచర్ కార్యకలాపాలు ప్రారంభం కావడానికి 15 నుంచి 18 నెలల సమయం పడుతుందని వివరించారు. సాధారణంగా కొత్త వెంచర్లు బ్రేక్%-%ఈవెన్ సాధించేందుకు 10%-%12 ఏళ్లు పడుతుందని షా పేర్కొన్నారు.

గ్రామీణ, సెమీ%-%అర్బన్ ప్రాంతాల్లో ఈ జాయింట్ వెంచర్‌ను నంబర్ వన్ స్థానంలో నిలబెట్టాలని నిర్దేశించుకున్నట్లు వివరించారు. జీవిత బీమాతో ప్రారంభించబోతున్న తమకు కాంపోజిట్ లైసెన్సు కూడా లభిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. మాన్యులైఫ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్‌కి ఆసియా, యూరప్, అమెరికావ్యాప్తంగా 3.6 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారు. 37,000 మంది పైగా ఉద్యోగులు, 1.09 లక్షల మంది ఏజెంట్లు,, వేల సంఖ్యలో డిస్ట్రిబ్యూషన్ పార్ట్‌నర్లు ఉన్నారు.

## కొత్త రూల్..
## పీఎఫ్ విత్‌డ్రాపై ట్యాక్స్!

సాధారణంగా ఉద్యోగాలు మారినప్పుడు లేదా అత్యవసర పరిస్థితుల్లో పీఎఫ్ డబ్బును విత్‌డ్రా చేసుకుంటారు. పీఎఫ్ విత్‌డ్రా విధానాన్ని వీలైనంత వరకు సులభంతరం చేయడానికి కేంద్రం కూడా తగిన చర్యలు తీసుకుంటూ ఉంది. అయితే ఇప్పుడు ఉద్యోగంలో చేరిన ఐదేళ్ల లోపు ఎవరైనా పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవాలంటే ట్యాక్స్ కట్టాల్సి ఉంటుందని ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వెల్లడించింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇక్కడ తెలుసుకుందాం. ఆదాయ పన్ను చట్టం, పాత పన్ను విధానం ప్రకారం.. పీఎఫ్ డబ్బును ఎప్పుడైనా విత్‌డ్రా చేసుకోవచ్చు. దీనిపై ఎలాంటి ట్యాక్స్ కట్టాల్సిన అవసరం లేదు. అయితే పదవీవిరమణకు ముందే పీఎఫ్ విత్‌డ్రాను నియంత్రించడానికి ఈపీఎఫ్ఓ కొత్త విధానం తీసుకొచ్చింది. దీని ప్రకారం ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. ఇది కొత్త పన్ను నియమాలకు అనుగుణంగా ఉంటుంది. ఒకవేళా మీ ఈపీఎఫ్ఓ ఖాతాలో రూ. 50వేలు కంటే తక్కువ డబ్బు ఉన్నప్పుడు.. లేదా సంస్థ క్లోజ్ అయినప్పుడు, ఇతర అనారోగ్య కారణాల వల్ల ఉద్యోగం నుంచి వైదొలిగినప్పుడు పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు. దీనిపై ఎటువంటి ట్యాక్స్ ఉండదు. ఈపీఎఫ్ఓ ఖాతాలో రూ. 50వేలు కంటే ఎక్కువ డబ్బు ఉన్నప్పుడు.. మీరు ఉద్యోగంలో చేరి ఐదేళ్ల కంటే తక్కువ సమయం అయినప్పుడు.. పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవాలంటే ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. మీరు పాన్ వివరాలు అందజేస్తే 10 శాతం టీడీఎస్ కట్ అవుతుంది, ఇవ్వకపోతే 34 శాతం వరకు టీడీఎస్ కట్ అవుతుంది. అదే ఐదేళ్లు ఉద్యోగం చేసిన తరువాత.. మీరు ఎలాంటి పన్ను చెల్లించకుండానే మీ పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు. ఒకే సంస్థలో ఐదేళ్లు పనిచేయాలా?, లేక ఇతర కంపెనీలలో పనిచేసిన సమయాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటారా? అనే అనుమానం చాలామందికి రావచ్చు. ఉదాహరణకు.. మీరు A అనే కంపెనీలో రెండేళ్లు ఉద్యోగం చేసి.. B అనే కంపెనీలో మరో మూడేళ్లు పనిచేశారనుకోండి. ఈ రెండు కంపెనీలలో పనిచేసిన సంవత్సరాలను కలిపి ఐదేళ్లుగా కౌంట్ చేసుకుంటారు. కాబట్టి మీరు ఎక్కడ పనిచేసినా.. ఆ మొత్తాన్ని పరిగణలోకి తీసుకుంటారు.




# 25 నుంచి ఫార్మా ఎక్స్‌పో

### నోయిడాలో మూడు రోజుల పాటు నిర్వహణ

### 120 దేశాల నుంచి నిపుణులు, ఎగ్జిబిటర్లు, ఇన్వెస్టర్లు

న్యూఢిల్లీ: ఈ నెల 25 నుంచి గ్రేటర్ నోయిడాలో 18వ విడత అంతర్జాతీయ ఫార్మా సదస్సు సీపీహెచ్ఐ, పీఎంఈసీ ఇండియా 2025ని నిర్వహించనున్నారు. ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా మూడు రోజుల పాటు నిర్వహించే ఈ ఎక్స్‌పోలో.. యాక్టివ్ ఫార్మా ఇంగ్రిడియంట్స్ (ఏపీఐ) విషయంలో స్వయం సమృద్ధి సాధించడం, డిజిటలైజేషన్, ఎగుమతులు మొదలైనవి ఇందులో ప్రధాన థీమ్‌లుగా ఉంటాయి. ఇటలీ, జర్మనీ, స్విట్జర్లాండ్, చైనా, దక్షిణ కొరియా తదితర 120 దేశాల నుంచి 50,000కు పైగా పరిశ్రమ నిపుణులు, 2,000 ఎగ్జిబిటర్లు, ఇన్వెస్టర్లు ఇందులో పాల్గొనున్నారు. దేశీ దిగ్గజాలు డాక్టర్ రెడ్డీస్ ల్యాబరేటరీస్, హెటిరో ల్యాబ్స్, అకుమ్స్ డ్రగ్స్, ఎంఎస్ఎన్ ల్యాబొరేటరీస్ మొదలైనవి ఈ జాబితాలో ఉన్నాయి. అంతర్జాతీయ ఫార్మాకు భారత్ కేంద్రంగా ఎదుగుతోందని ఇన్ఫార్మా మార్కెట్స్ ఇన్ ఇండియా ఎండీ యోగేష్ ముద్రాస్ తెలిపారు. దేశీ ఫార్మా పరిశ్రమ 2030 నాటికి 130 బిలియన్ డాలర్లకు, 2047 నాటికి 450 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందుతుందనే అంచనాలు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా ఫార్మాపై మరింతగా దృష్టి పెడుతోందని చెప్పారు.

# భారత వృద్ధి 7.4 %




### అంచనాలు పెంచిన ఫిచ్

### గత అంచనా 6.9 శాతం


### రెపో పావు శాతం తగ్గించొచ్చని అంచనా

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి భారత జీడీపీ వృద్ధి అంచాలను పెంచుతున్నట్లు అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ ఫిచ్ రేటింగ్స్ ప్రకటించింది. 2025%-%26లో 6.9 శాతం వృద్ధి నమోదుకావొచ్చన్న గత అంచనాను 7.4 శాతానికి పెంచింది. ఈ ఏడాది ప్రైవేటు వినియోగం వృద్ధికి ప్రధాన చోకంగా ఉన్నట్లు వివరించింది. దీనికి తోడు ఇటీవల చేపట్టిన జీఎస్‌టీ సంస్కరణలతో సెంటిమెంట్ మెరుగుపడినట్లు తెలిపింది. ద్రవ్యోల్బణం గణనీయంగా దిగిరావడంతో ఆర్‌బీఐ డిసెంబర్ సమీక్షలో మరో పావు శాతం రెపో రేటును తగ్గించి, 5.25 శాతం చేయొచ్చని అంచనా వేసింది. 2025లో 100 బేసిస్ పాయింట్లు (ఒక శాతం) తగ్గింపునకు ఇది అదనమని పేర్కొంది. జూన్ త్రైమాసికంలో (క్యూ1) 7.8 శాతం, సెప్టెంబర్ త్రైమాసికంలో (క్యూ2) 8.2 శాతం చొప్పున జీడీపీ వృద్ధి నమోదు కావడంతో ఫిచ్ రేటింగ్స్ తన అంచనాలను సవరించినట్టయింది. కాకపోతే ద్వితీయ ఆరు నెలల్లో వృద్ధి రేటు కొంత నిదానించొచ్చని పేర్కొంది. ఇక వచ్చే ఆర్థిక సంవత్సరంలో (2026%-%27) భారత్ జీడీపీ వృద్ధి 6.4 శాతానికి తగ్గుతుందని ఫిచ్ రేటింగ్స్ అంచనా వేసింది. ఆర్థిక పరిస్థితులు సరళంగా మారితే వచ్చే ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధంలో ప్రైవేటు పెట్టుబడులు పుంజుకోవచ్చని పేర్కొంది.

# ఏఐ టెక్నాలజీ: మీడియాపై పెను ప్రభావం!

**టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి**

**మీడియా, వినోద పరిశ్రమకు ఐఅండ్‌బీ కార్యదర్శి జాజు సూచన**



కృత్రిమ మేథ (ఏఐ)లాంటి టెక్నాలజీలు మీడియా, వినోద రంగంపై (ఎంఅండ్‌ఈ) పెను ప్రభావం చూపుతున్నాయని కేంద్ర సమాచార, ప్రసార (ఐఅండ్‌బీ) శాఖ కార్యదర్శి సంజయ్ జాజు చెప్పారు. ఈ నేపథ్యంలో సాంకేతికతను పూర్తి స్థాయిలో వినియోగించుకోవడంపై మరింతగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. డైరెక్ట్ టు మొబైల్ బ్రాడ్‌కాస్టింగ్ ప్రాజెక్టుపై ఐఐటీ కాన్పూర్‌లో పరిశోధనలు జరుగుతున్నాయని సీఐఐ బిగ్ పిక్చర్ సమిట్ 2025లో పాల్గొన్న సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏఐ వల్ల టెక్నాలజీలో మరిన్ని మార్పులు రాబోతున్నాయని, వాటిలో సానుకూలాంశాలను ఉపయోగించుకోవాలని జాజు తెలిపారు. దీని వల్ల పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన జరుగుతుందని, ఉత్పాదకత పెరుగుతుందని పేర్కొన్నారు. వందలో ఒక్క వంతు ఖర్చుతో పదిలో ఒక వంతు సమయంలో ఏదైనా పని పూర్తయితే, ఉత్పాదకత తప్పకుండా పెరుగుతుందని జాజు చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా 2030 నాటకి మీడియా, వినోద రంగం (ఎంఅండ్‌ఈ) భవిష్యత్ పరిస్థితుల గురించి రూపొందించిన సీఐఐ శ్వేతపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ప్రభుత్వం, పరిశ్రమ అంచనాల ప్రకారం ఈ పరిశ్రమ ఏటా 7 శాతం వృద్ధితో 2030 నాటికి 100 బిలియన్ డాలర్లకు చేరనుందని జాజు చెప్పారు. ఆహారం, నీడ, దుస్తుల్లాగే వినోదమనేది నాగరికత మూల స్తంభాల్లో ఒకటని, ఆర్థిక వృద్ధితో పాటు సమాజ శ్రేయస్సుకు కూడా కీలకమని పేర్కొన్నారు. భారతదేశపు క్రియేటివ్ ఎకానమి ప్రస్తుతం 1 కోటి మందికి పైగా జవనోపాధి కల్పిస్తోందని, రూ. 3 లక్షల కోట్ల మేర స్థూల దేశీయోత్పత్తికి దోహదపడుతోందని ఆయన చెప్పారు. ఇంతటి కీలకమైన వినోద రంగాన్ని ఏఐ మార్చివేస్తున్న తరుణంలో కొత్త టెక్నాలజీలను అందిపుచ్చుకోకపోతే అంతర్జాతీయంగా మన వాటా తగ్గిపోతుందన్నారు. వర్ధమాన ఆర్థిక శక్తిగా భారతదేశ గాథలను ప్రపంచానికి వినిపించాల్సిన, చూపించాల్సిన అవసరం ఉందన్నారు.

IN THE COURT OF THE HON'BLE

PRINCIPAL SENIOR CIVIL JUDGE
RANGAREDDY DISTRICT AT L.B.NAGAR
O.S.NO.791 of 2025

Between:
Mocherla Geetha Rani & Others .....Plaintiffs
And
All concerned & Others .....Defendants
To
All Concerned

NOTICE

The above Plaintiffs filed above suit to declare them as the legal heirs of Late Chudi Srinivasarao S/o.Late Chudi Gopalrao in respect of below schedule properties. Said Suit stands posted to dt: 08-01-2026 at 10:30 A.M for Objections/Claims. If no objections are received on the said date before the said Court, the matter will disposed of in accordance with law.

"A" SCHEDULE PROPERTY

All that piece and Parcel of the land bearing Plot no.1 in Survey Nos.18, 19, 22 and 23 admeasuring 244 Sq yards or 204.00 Sq.Mtrs., with a builtup area of 1144 Sq.fts situated at Vill:Badangpet, Saroornagar Revenue Mandal, Dist:Rangareddy, Under Badangpet Gram panchayat, Registration Sub-District Champapet and bounded by:-
NORTH : Plot No.2;
SOUTH : 30' Wide Road;
EAST : Owner's Land;
WEST : 30' Wide Road;

"B" SCHEDULE PROPERTY

All that the Flat bearing no.G-11 (in Ground Floor) in Block "B" of "YASHODA SANNIDHI", admeasuring 1006 Sq ft built up area (including common area) and one Car parking area of 80 Sq ft, along with an Undivided share of land admeasuring 34 Sq yards ( out of 6479.92 Sq yards), constructed on Open Plot no.C, forming part of Sy.Nos.20 & 28/1in Miyapur Residential Complex, situated at Miyapur village, Serilingampally Mandal, GHMC Serilingampally Circle, Rangareddy District and bounded as follows:-
BOUNDARIES FOR FLAT NO.G-11 IN GROUND FLOOR (BLOCK-B)
NORTH : Open to Sky.
SOUTH : Open to Duct.
EAST : Corridor.
WEST : Open to Sky.

"C" SCHEDULE PROPERTY

Open Plot bearing no.193, Area 200 Sq yards or 167.2 Sq.Mtrs., in Survey Nos.410, 411, 412, 413, 414, 415, 416, 417 &409., situated at Vill:Kandi, Mdl:Sangareddy Mandal, Dist:Medak, now Sangareddy District under G.P Kandi, Z.P Medak at Sangareddy, Registration Sub District Medak at Sangareddy and bounded as follows:
NORTH BY : ROAD
SOUTH BY : PLOT NO.202
EAST BY : PLOT NO.194.
WEST BY : PLOT NO.192.

//By Order of the Court//
D.Vijayender Rao
Advocate
Flat No.103, Kranthi Towers,
Reddy Women's College Road,
Barkatpura. Hyderabad-27

## అనుముల రేవంత్ రెడ్డి కాదు..

# అవినీతి అనకొండ: కేటీఆర్

**హైదరాబాద్ డిసెంబర్ 4:** హిల్ట్ పాలసీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్ల భారీ భూమి కుంభకోణానికి పాల్పడుతున్నది బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ ఆరోపించారు. ఒకప్పుడు ప్రభుత్వాలు ప్రజలు పరిశ్రమల కోసం, ఉద్యోగ ఉపాధి కల్పన కోసం ఇచ్చిన భూములను ఇప్పుడు ప్రవేట్ వ్యక్తులకు రేవంత్ సర్కార్ ధారాదత్తం చేస్తున్నదని విమర్శించారు. పరిశ్రమలు వద్దు అంటూ అపార్ట్‌మెంట్లు, విల్లాలు, కమర్షియల్ కాంప్లెక్సులు కట్టుకోమని పారిశ్రామిక భూములను ఇస్తున్నదని ధ్వజమెత్తారు. పారిశ్రామిక భూముల బదలాయింపుపై కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నిజనిర్ధారణ బృందం జీడిమెట్ల ఇండస్ట్రియల్ పార్క్‌లో పర్యటించింది. ఈ సందర్భంగా హమాలీలతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ప్రభుత్వం చెబుతున్నట్లు అవి ప్రైవేటు వ్యక్తుల భూములు కావని, ప్రైవేట్ వ్యక్తులకు ప్రజలు, ప్రభుత్వం ఇచ్చిన భూములన్నారు. అందులో కేవలం పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పించాలన్న నిబంధనలతోనే ఆ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. మార్కెట్‌లో గజం ధర లక్షన్నర రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కు ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్తున్నదని విమర్శించారు. హైదరాబాద్ నగరంలో ఇండ్లకు, పాఠశాలలు, దవాఖానలు, చివరికి స్మశానాలకు స్థలం లేదు.. కానీ ప్రైవేట్ వ్యక్తులకు 9300 ఎకరాల భూమిని ప్రభుత్వం అప్పనంగా ఇస్తామంటున్నదని మండిపడ్డారు. ఈ 9300 ఎకరాల భూములను తిరిగి వెనక్కి తీసుకొని అక్కడ కాంగ్రెస్ చెప్తున్న ఇందిరమ్మ ఇండ్లు, యంగ్ ఇండియా స్కూళ్లు, హాస్పిటళ్లు కట్టాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో స్థలం లేదని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా కట్టలేదన్నారు. ఇక్కడ ఉన్న కంపెనీలు తరలి వెళ్తే హైదరాబాద్ నగరంలో వాటిపైన ఆధారపడిన లక్షల మంది ఉపాధి పోతుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ



చేస్తున్న ఈ కుంభకోణాన్ని ప్రజలకు వివరించేందుకే పారిశ్రామిక వాడల్లో పర్యటిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రైవేట్ వ్యక్తులకు ఇస్తున్న భూముల ధర నిర్ధారణ, దాని వెనుక ఉన్న అసలు నిజాలు నిర్ధారణ జరగాలన్న ఉద్దేశంతోనే ఈ పర్యటనలు చేస్తున్నామని వెల్లడించారు. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ఇక్కడితో వదిలిపెట్టదని, కాంగ్రెస్ పార్టీ హిల్ట్ పాలసీ కుంభకోణంపై త్వరలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలోని కాలనీల ప్రజలకు ఈ అంశాన్ని వివరిస్తామని తెలిపారు. రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రజా సంఘాలు, ప్రతిపక్ష పార్టీలను కలుపుకొని ముందుకు పోతామని చెప్పారు. అనుముల రేవంత్ రెడ్డి కాదని, అవినీతి అనకొండ అని విమర్శించారు. 9300 ఎకరాల ప్రభుత్వ భూమిపై కన్నేసి లక్షల కోట్ల రూపాయలు దోచుకొని ఢిల్లీకి మూటలు పంపడానికి చేస్తున్న ఈ స్కామ్ ను బీఆర్ఎస్ అడ్డుకుంటుందని స్పష్టం చేశారు. హిల్ట్ పాలసీని వెనక్కి తీసుకొని లక్షల కోట్ల విలువచేసే ప్రజల భూమిని కాపాడే దాకా తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని చెప్పారు. అవసరమైతే న్యాయపోరాటం చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఈ పాలసీది రద్దు చేస్తామని, అవసరమైతే దీనికోసం ఒక చట్టాన్ని తీసుకువస్తామని వెల్లడించారు.రేవంత్ రెడ్డి భూ కుంభకోణంలో భాగస్వాములు కావద్దని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. ఎవరైనా అత్యాశకు వెళ్లి ప్రభుత్వానికి డబ్బులు కడితే అటు పారిశ్రామిక భూములతో పాటు డబ్బులు కూడా పోతాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఇంతటి భారీ కుంభకోణాన్ని, దోపిడీని చూసి తట్టుకోలేక తెలంగాణ పట్ల ప్రేమ ఉన్న తెలంగాణ బిడ్డ మాకు సమాచారం ఇచ్చారని వెల్లడించారు. ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై తాము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, సమాచారం లీక్ అయిందంటూ ప్రభుత్వం బాధపడుతున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే తమ ప్రభుత్వం చేస్తున్న దోపిడీపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జీడిమెట్ల ప్రాంతంలో గజానికి మార్కెట్ ధర లక్ష రూపాయలుగా ఉంది. కానీ ప్రభుత్వం మాత్రం కేవలం రూ.4000కే భూమిని పూర్తిగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడతామని చెబుతున్నదని విమర్శించారు. ఇది కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుంభకోణానికి ఇది నిదర్శనమన్నారు. భూముల దోపిడీ ఆర్నెళ్లుగా జరుగుతున్నదని, పాలసీ ఇప్పుడు బయటకు వచ్చిందని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న భూదోపిడీని కార్మిక సంఘాలు అడ్డుకోవలన్నారు.



## గొప్ప నాయకుల జీవితం మనందరికీ ఆదర్శం

### జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల: గొప్ప నాయకుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో దివంగత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తో పాటు రోడ్లు భవనాల రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా,విద్యుత్ శాఖ మంత్రిగా హెూమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేశారని తెలిపారు.మహనీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, రాజ గౌడ్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ గురు దత్తాత్రేయ జయంతి వేడుకలు...

**శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలు**

జగిత్యాల:శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో గత వారం రోజుల నుండి భక్తిశ్రద్ధలతో శ్రీ గురు దత్తాత్రేయ చరిత్ర పారాయణాన్ని భక్తులు మహిళలు సామూహికంగా దత్త పారాయణాన్ని నిర్వహించారు. ఈరోజుతో ముగియడంతో కలశ ఉద్వాసన పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గురు దత్తాత్రేయ స్వామి జయంతిని పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారికి పంచామృతాభిషేకాలను, ప్రత్యేక పూజలను నిర్వహించి పలు పుష్పాలతో చక్కగా అలంకరించి మంగళహారతులను సమర్పించారు. ఈ పూజా కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస శర్మ, జన మంచి సత్యనారాయణ శర్మ నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీ గురు దత్తాత్రేయ స్వామి వారికి భక్తుల స్వహస్తాలతో పంచామృతాభిషేకాలను నిర్వహించారు. అనంతరం ఆలయంలోని శ్రీ గాయత్రి అమ్మవారిని శ్రీ భక్త మార్కండేయ స్వామి వారిని శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకున్నారు.విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాలను అందజేసి అన్నప్రసాదాన్ని భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్, ఆలయ ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్ బోగ రాజు, మానపురి మహేష్, కొక్కుల ప్రభాకర్, కార్యవర్గం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ భద్రతతో కూడిన ఎంటీఎస్ ను అమలు చేయాలి: పుల్లన్న



నందవరం: సిఆర్ఎంటి లకు ఉద్యోగ భద్రతతో కూడిన ఎంటిఎస్ ను అమలు చేయాలని,పెరిగిన ధరలకు అనుగుణంగా సిఆర్ఎంటి ల అర్హతలను దృష్టిలో ఉంచుకొని సిఆర్ఎంటి లకు రూ 44570/- వేతనము చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ సిఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం రాష్ట్ర నాయకులు పుల్లన్న , మండల నాయకులు ఉరుకుందు లు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన నందవరం మండల విద్యాధికారి కార్యాలయము ముందు సిఆర్ఎంటి లు "ఆత్మగౌరవ దీక్ష "కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారులు (1,2 )గోవిందు, రఘునాథ్ , మరియు తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రమును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉన్న అన్ని అర్హతలు సిఆర్ఎంటి లకు ఉన్నందున డీఎస్సీ నందు వారికి వెయిటేజ్ ఇవ్వాలని, అదేవిధంగా 2011 నుండి అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్నామని కావున తమకు ఎంటిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్షలో 14 సంవత్సరాలుగా విద్యావ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తూ ఇటు మండల విద్యాధికారులకు,అటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు సమన్వయకర్తగా పనిచేస్తూ ప్రభుత్వం చేపడుతున్న 38 రకాల సేవలను అందిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సిఆర్ఎంటి లకు అదనపు పని భారాన్ని తగ్గించి, వివిధ జిల్లాలలో ఖాళీగా ఉన్న సిఆర్ఎంటి పోస్టులను భర్తీ చేయాలన్నారు. 9 సంవత్సరాలుగా ఏ విధమైన వేతనం పెంపుదల లేకుండా 2016 సంవత్సరంలో పిఏబి ఆమోదించిన 23,500/- వేతనాలుగా చెల్లిస్తున్నందువలన పెరిగిన అధిక ధరలతో కుటుంబ పోషణ కష్టతరంగా మారిందన్నారు. కావున తక్షణమే వేతనాలు పెంపుదల చేయాలన్నారు. జీవో ఎంఎస్ నెంబర్ 65 ప్రకారము 4034 సిఆర్ఎంటి లు స్కూల్ అసిస్టెంట్ అర్హతలతో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ బేసిక్ వేతనం 44570/- ల తో రాష్ట్ర పిఆర్సి నీ అనుసరించి ఎంటిఎస్ ను అమలు చేయాలన్నారు. అదేవిధంగా సిఆర్ఎంటి లకు ప్రభుత్వము నిర్దిష్ట జాబ్ చార్ట్ అమలు చేయాలన్నారు. విద్యాశాఖలో విలీనం చేయాలనీ, సిఆర్ఎంటిలు ఫీల్డ్ లెవల్లో పనిచేస్తున్నందున ట్రావెలింగ్ అలవెన్స్ లను పునరుద్ధరించాలన్నారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్ష లో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయ అర్హతలతో పనిచేస్తున్న సిఆర్ఎంటి లకు డీఎస్సీలో వెయిటేజ్ కల్పించాలన్నారు.

## సిసీయర్ జర్నలిస్ట్...హనీ ట్రాప్

### సీఎంవో లో ఇంటి దొంగలు

హైదరాబాద్, డిసెంబర్ 4

తెలంగాణ ప్రభుత్వంలో అత్యంత కీలక నిర్ణయాలు ముందుగానే బీఆర్ఎస్ పార్టీకి చేరుతున్నాయి. చాలా రోజుల నుంచి ప్రభుత్వ పెద్దలకు ఈ అంశంపై అనుమానాలు ఉన్నా.. హిల్ట్ పాలసీ గురించి పూర్తి స్థాయిలో కేబినెట్‌కు కూడా వివరాలు తెలియక ముందే.. బీఆర్ఎస్‌కు తెలిసిపోవడంతో కోవర్ట్ చాలా ఉన్నత స్థాయిలోనే ఉన్నారని క్లారిటీ వచ్చింది. ఈ అంశంపై విజిలెన్స్ దర్యాప్తు చేసిది. నివేదికను సిద్ధం చేసింది. ఆ నివేదికను సీఎం వద్ద ఉంచారు చీఫ్ సెక్రటరీ.హిల్ట్ పాలసీ గురించి ప్రభుత్వం చాలా అత్యున్నత స్థాయిలో కసరత్తు చేసింది. కేబినెట్ లో నిర్ణయం తీసుకోవాలనుకునేవరకూ మంత్రులకు కూడా తెలియదు. విధివిధానాలు అన్నీ కసరత్తు చేసి డ్రాఫ్ట్ గా నోట్ తయారు చేసుకున్నారు. అయితే ఆ దశలోనే బీఆర్ఎస్ వద్దకు సమాచారం చేరిపోయింది. ప్రభుత్వం ఎవరికీ తెలియదనుకుంటున్న సమయంలోనే హిల్ట్ పాలసీ గురించి కేటీఆర్ ప్రెస్ మీట్ పెట్టి ఐదు లక్షల కోట్ల స్కాం అని ఆరోపణలు చేశారు. దీంతో ఆశ్చర్యపోవడం ప్రభుత్వ పెద్దల వంతు అయింది. అనుకున్నంత తేలికగా రాజకీయం లేదని తమ వద్దనే బీఆర్ఎస్ కోవర్టులు ఉన్నారని గుర్తించారు. అసలు కోవర్ట్ ఎవరో కాంగ్రెస్ పెద్దలకు తెలిసిపోయిందని చెబుతున్నారు. ఆయనను సీఎం రేవంత్ రెడ్డి ఎంతో నమ్మారని చెబుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో జర్నలిస్టుగా ఉన్న ఆయన సిన్సియారిటీని రేవంత్ నమ్మారు. కాంగ్రెస్ పార్టీకి కంచుకోట లాంటి జిల్లా నుంచి వచ్చిన ఆయనకు నామినేటెడ్ పదవిని చాలా ముందుగానే ప్రకటించారు. సీఎంతో నిత్యం సమావేశాల్లో పాల్గొనేంత కీలక పదవి ఇచ్చారు. తర్వాత రాజ్యాంగబద్ధమైన పదవి ఇచ్చారు. పదవి ఏదైనా తనకు ఉన్న చనువుతో కీలక విషయాలను తెలుసుకునేవారు . వాటిని గుట్టుచప్పుడు కాకుండా.. బీఆర్ఎస్ పార్టీ పెద్దలకు పంపుతున్నారు. హిల్ట్ పాలసీ కి సంబంధించిన డాక్యుమెంట్లు కూడా ఇలా ఫార్వార్డ్ అయ్యాయని చెబుతున్నారు. కేటీఆర్ వాటిని చూపించే ముందే ప్రెస్ మీట్ పెట్టారు.సాధారణంగా అధికారుల స్థాయిలో సమాచారం లీక్ అవుతుంది. కానీ అధికారులు ఎలాంటి డాక్యుమెంట్లు ఫార్వార్డ్ చేయరు. అలాంటి రిస్క్ తీసుకోలేరు. నోటిమాటగా సమాచారం ఇవ్వగలరు. కానీ హిల్ట్ పాలసీ విషయంలో డాక్యుమెంట్లు కూడా బీఆర్ఎస్ ముఖ్యనేతలకు షేర్ అయ్యాయని విజిలెన్స్ గుర్తించింది. ఆయన ఎవరో కూడా కనిపెట్టారు. ప్రభుత్వం ఏర్పడగానే ఆయనకు మీడియా విభాగంలో కీలక బాధ్యతలు ఇచ్చారు. తర్వాత రాజ్యాంగ బద్ధమైన పదవి కూడా ఇచ్చారు. ఆయన వివిధ పాలసీల విషయంలో మీడియాతో డీల్ చేయాల్సిన వ్యూహాలను ఖరారు చేస్తున్నారని అంటున్నారు. ఆయన నుంచే లీక్ అయిందని..సీఎం రేవంత్ రెడ్డి నమ్మకాన్ని ఆయన పూర్తిగా వమ్ము చేశాడని అంటున్నారు. ఇది చిన్న విషయం కాదు.అయితే రేవంత్ చాలా నమ్మకం పెట్టుకున్న ఆయన ఇలా బీఆర్ఎస్ పార్టీతో ఎందుకు కుమ్మక్కయ్యారని.రేవంత్ కు ఎందుకు ద్రోహం చేశారన్నది హైలెవల్‌లో జరుగుతున్న చర్చ. దీనికి కూడా కారణాలు ఉన్నాయని అంటున్నారు. డబ్బుతో పాటు హనీట్రాప్ బారిన పడ్డారని.. బ్లాక్ మెయిల్ కారణంగానే ఇలా కోవర్టుగా మారారని అంటున్నారు. ఆయన ఎవరో.. ఇప్పటికే కొంత మందికి స్పష్టత వచ్చింది. రేవంత్‌కూ తెలిసిపోయి ఉంటుంది.

## వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తాం


**:ఇటుక బట్టీల్లో పిల్లలను బడిలో చేర్పించండి**

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్:** జిల్లాలోని వలస కార్మికుల పిల్లల చదువును ప్రోత్సహిస్తామని, ఇందుకోసం జిల్లాలో ఎంపిక చేసిన పాఠశాలల్లో వారికి ప్రత్యేక తరగతి గదులను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు.గంగాధర మండలం గట్టుభూత్కూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన తరగతి గదిని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఇక్కడ 42 మంది వలస కార్మికుల పిల్లలని గుర్తించి విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఈ సందర్భంగా తరగతి గదిలోని చిన్నారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వివిధ భాషల్లో పలుకరించి చదువు, స్వస్థలం, కుటుంబ సభ్యుల వివరాల వంటివి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వలస కార్మికుల పిల్లలందరినీ గుర్తించి వారికి సమీప పాఠశాలల్లో ప్రత్యేక తరగతి గదిలో విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది సుమారు 500 మంది విద్యార్థులను పాఠశాలలో చేర్చి చదువు చెప్పించామని అన్నారు. ఈ సంవత్సరం కూడా మరిన్ని పాఠశాలల్లో ఈ పిల్లల కోసం ప్రత్యేక తరగతి గదులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలకు వచ్చే పిల్లలందరికీ మధ్యాహ్న భోజనం, పోషకాహారం అందిస్తామని తెలిపారు. ప్రత్యేక మెడికల్ క్యాంపు ల ద్వారా వారి ఆరోగ్యాన్ని పరిరక్షిస్తామని అన్నారు. వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసే పాఠశాలల్లో అన్ని రకాల వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడి పాఠశాల వరకు రవాణా సదుపాయం ఉండేలా చూడాలని సూచించారు.

## పోలీస్ వెబ్ సైట్ హ్యాక్....

హైదరాబాద్, డిసెంబర్4: బెట్టింగ్ యాప్స్‌పై యుద్ధం ప్రకటించి చర్యలు తీసుకుంటున్న తెలంగాణ పోలీసులకు సైబర్ నేరగాళ్లు సవాల్‌గా మారారు. ఏకంగా పోలీస్ వెబ్‌సైట్‌ను హ్యాక్ చేసి అందులోనే బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేశారు. నెటిజన్లు, అవసరమైన వ్యక్తులు పోలీస్ వెబ్‌సైట్‌కు వెళ్లి ఏదైనా విభాగంపై క్లిక్ చేస్తే వెంటనే అది బెట్టింగ్ వెబ్‌సైట్‌లకు రీడైరెక్ట్ అయ్యింది. వెంటనే సమస్యను గుర్తించిన సైబర్ వింగ్ చర్యలు చేపట్టింది. సమస్యను పరిష్కరించింది. తెలంగాణ రాష్ట్ర పోలీస్ వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. అందులో ఏ విభాగంపై క్లిక్ చేసినా నేరుగా బెట్టింగ్ సైట్‌లకు రీ డైరెక్ట్ అయ్యేలా చేశారు. మెయిన్ వెబ్‌సైట్ ఆధారంగా మిగతా వెబ్‌సైట్‌లను కూడా నేరగాళ్ల తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. కొన్ని రోజుల నుంచి హైదరాబాద్ పరిధిలోని పోలీస్ కమిషనరేట్ల వెబ్‌సైట్‌లు సరిగా పని చేయడం లేదు. టెక్నికల్ టీం దీన్ని రెక్టిఫై చేయడానికి ప్రయత్నించింది. ఇంతలో సైబర్ నేరగాళ్లు తమ టాలెంట్ చూపించారు. సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల వెబ్‌సైట్‌లను ఓపెన్ చేయడానికి ప్రయత్నిస్తే నేరుగా బెట్టింగ్ సైట్‌లు ఓపెన్ అవుతున్నాయి. వివిధ వర్గాల నుంచి ఫిర్యాదులు అందుకున్న ఐటీ విభాగం వెంటనే చర్యలు ప్రారంభించింది.



సర్వర్ నుంచి వెబ్‌సైట్ ను హ్యాక్ చేశారని గుర్తించారు. అందుకే మెయిన్ సర్వర్‌ను డౌన్ చేసి సమస్యను పరిష్కరించారు. తర్వాత వెబ్‌సైట్‌లను పునరుద్ధరించారు. అందులో ఉన్న భద్రతా లోపాలను కూడా సవరించారు. పోలీస్ వెబ్‌సైట్ హ్యాక్, ఇతర వెబ్‌సైట్‌లలో బెట్టింగ్ యాప్స్‌వెబ్‌సైటలకు రీడైరెక్ట్ అవ్వడంపై పోలీసులు ఇంత వరకు స్పందించలేదు. దీనిపై మరింత సమాచారం తెలియాల్సి ఉంది. చాలా కాలంగా బెట్టింగ్ యాప్స్‌పై తెలంగాణ పోలీసులు విచారణ చేస్తున్నారు.

## మల్టీ-లెవల్ స్మార్ట్ పార్కింగ్ ప్రత్యేకతలు..

హైదరాబాద్ నగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్ పడనుంది. కేబీఆర్ పార్క్ వద్ద అత్యాధునిక ఆటోమేటెడ్ స్మార్ట్ మల్టీ-లెవల్ కార్ పార్కింగ్ అందుబాటులోకి వచ్చింది. దీనితో పాటు నగరంలోని రద్దీ ప్రాంతాల్లో మరిన్ని స్మార్ట్ పార్కింగ్ వ్యవస్థలు రానున్నాయి. ఈ కొత్త విధానం ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, పాదచారులకు కూడా ఎంతో మేలు చేస్తుందని మేయర్ తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రాజెక్టులతో నగరాన్ని తీర్చిదిద్దేందుకు జీహెచ్ఎంసీ సిద్ధమైంది. హైదరాబాద్ నగర వాహనదారులకు గుడ్‌న్యూస్. ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ సమస్యతో ఇబ్బంది పడుతున్న వారికి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ శుభవార్త అందించింది. త్వరలోనే ట్రాఫిక్ కష్టాలు తీరిపోనున్నాయి. నగరంలో అత్యంత రద్దీగా ఉండే ప్రాంతాల్లో ఒకటైన కేబీఆర్ పార్క్ వద్ద జీహెచ్ఎంసీ అత్యాధునిక ఆటోమేటెడ్ స్మార్ట్ మల్టీ-లెవల్ కార్ పార్కింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేసింది. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శనివారం ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆమె.. ఇలాంటి ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ కార్ పార్కింగ్ వ్యవస్థలను నగరంలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, ఇతర అధిక ట్రాఫిక్ జోన్‌లలో పీపీపీ (ప్రైవేట్ పబ్లిక్ పార్టనర్‌షిప్) నమూనా కింద త్వరలో అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కొత్త కాంపాక్ట్, వర్టికల్ పార్కింగ్ వ్యవస్థ ద్వారా ట్రాఫిక్ కష్టాలు తీరిపోతాయన్నారు. ఈ వ్యవస్థలు కనీస స్థలంలో గరిష్టంగా వాహనాలను నిలిపే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయన్నారు. ఇది వాహన యజమానులతో పాటు పాదచారులకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని తెలిపారు. ఈ వ్యవస్థలు రద్దీగా ఉండే ప్రాంతాలలో పార్కింగ్ సవాళ్లను తగ్గించి.. ట్రాఫిక్ రద్దీని కూడా సులభతరం చేయడంలో సహాయపడతాయని మేయర్ విజయలక్ష్మి వెల్లడించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ ఉన్న కమర్షియల్ జోన్లలో అక్రమ పార్కింగ్ సమస్యను ఇది గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు.

**మల్టీ-లెవల్ స్మార్ట్ పార్కింగ్ ప్రత్యేకతలు..**

కేబీఆర్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన ఈ మల్టీ-లెవల్ స్మార్ట్ పార్కింగ్ కాంప్లెక్స్‌లో 72 కార్లు, ద్విచక్ర వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలం ఏర్పాటు చేశారు. RFID (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) టెక్నాలజీతో కూడిన ఎంట్రీ, ఎగ్జిట్ వ్యవస్థ ఉంటుంది. లోడ్-బ్యాలెన్స్ సెన్సార్లు, ఆటోమేటిక్ లాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేశారు. నిరంతర సీసీటీవీ పర్యవేక్షణ, ఎమర్జెన్సీ రెస్పాన్స్ వ్యవస్థలు ఉన్నాయి. ఈ పార్కింగ్ సదుపాయం ఉదయం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉంటుంది. జీహెచ్ఎంసీ అధికారులు మాట్లాడుతూ.. ఈ కాంప్లెక్స్ ద్వారా చట్టవిరుద్ధంగా రోడ్డు పక్కన వాహనాల పార్కింగ్‌ను తగ్గించి, పాదచారుల వినియోగం కోసం ఫుట్‌పాత్‌లను తిరిగి వినియోగంలోకి తీసుకురావొచ్చునని తెలిపారు. కేబీఆర్ పార్క్, దానిని ఆనుకుని ఉన్న వాణిజ్య ప్రాంతాల చుట్టూ ట్రాఫిక్ కదలిక మరింత సులభతరం అవుతుందని అధికారులు ధీమా వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఈ తరహా ప్రాజెక్టుల ద్వారా హైదరాబాద్ నగరంలో పార్కింగ్ స్థల వినియోగాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించాలని జీహెచ్ఎంసీ లక్ష్యంగా పెట్టుకుంది.



## తెలంగాణలో మరో కొత్త రైల్వే స్టేషన్

మల్కాజ్‌గిరి పరిధిలోని రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్) కాలనీ పేరును నూతన రైల్వే స్టేషన్‌కు పెట్టడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ఫలితంగా ఇది సాధ్యమైంది. ఈ స్టేషన్‌ను చర్లపల్లి-బొల్లారం మార్గంలో దయానంద్‌నగర్ స్టేషన్‌తో పాటు అమృత్ భారత్ పథకం కింద నిర్మిస్తున్నారు. ఈ స్టేషన్ అందుబాటులోకి వచ్చాక.. ఇక్కడ కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఆపడానికి ప్లాట్‌ఫామ్‌ను విస్తరిస్తున్నారు. ప్రయాణికులు అదనంగా %వీమీూ% రైళ్లు, ఇతర ఎక్స్‌ప్రెస్‌లు, అలాగే ఆర్టీసీ బస్సు సర్వీసుల కోసం విజ్ఞప్తి చేస్తున్నారు. మల్కాజ్‌గిరి సర్కిల్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైల్వే స్టేషన్‌కు తమ కాలనీ పేరును పెట్టడంపై రాధాకృష్ణ నగర్ (ఆర్కే నగర్) కాలనీ ప్రజలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కాలనీ పేరునే రైల్వే స్టేషన్‌కు ఖరారు చేయడం తమకు గర్వకారణమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే మరియు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు సాగడం.. అలాగే కాలనీ సభ్యుల సహకారంతోనే ఆర్కే నగర్ పేరు పెట్టడం సాధ్యమైందని వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు రైళ్లను కూడా ఆపాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కొత్త రైల్వే స్టేషన్ల ప్రారంభం.. అదనపు రైళ్ల సౌకర్యాలు స్థానిక ప్రాంతాల ప్రయాణికులకు రవాణా



ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ పాల్గొన్నారు. హైదరాబాద్ నగరంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించడానికి, ఇతర ప్రాంతాలకు రైలు కనెక్టివిటీని పెంచడానికి అనేక రైల్వే స్టేషన్లు కృషి చేస్తున్నాయి. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి రద్దీ స్టేషన్లతో పాటు.. ఇటీవల రూ. 450 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ కూడా అందుబాటులోకి వచ్చింది. వీటితో పాటు లింగంపల్లి, బేగంపేట, మల్కాజిగిరి స్టేషన్ల నుంచి కూడా రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. తాజాగా.. నగరంలో రెండు కొత్త రైల్వే స్టేషన్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ స్టేషన్లు చర్లపల్లి - మౌలాలి - బొల్లారం మార్గంలో ఆర్కేనగర్ మరియు దయానంద్‌నగర్ వద్ద నిర్మిస్తున్నారు. ఈ రెండు స్టేషన్లలో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ నిర్మాణ పనులను ఇటీవల దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆర్కేనగర్ స్టేషన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత.. ఇక్కడ కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను ఆపేందుకు చర్యలు తీసుకుంటున్నారు. దీని కోసం 21 కోచ్‌లకు సరిపడా ప్లాట్‌ఫామ్‌ను విస్తరిస్తున్నారు. ఆర్కేనగర్ స్టేషన్‌లో అదనంగా ఆదిలాబాద్-తిరుపతి, విశాఖపట్నం-నాందేడ్, నర్సాపూర్-నాగర్‌సోల్, విశాఖపట్నం-షిర్డీ సాయినగర్, నాగావళి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ వంటి సౌకర్యాన్ని, కనెక్టివిటీని గణనీయంగా పెంచే అవకాశం ఉంది.

హుస్నాబాద్ అభివృద్ధికి ముఖ్యమంత్రికి విజ్ఞప్తి..

హుస్నాబాద్ నియోజకవర్గాన్ని 'ఉత్తర తెలంగాణ కోనసీమ'గా తీర్చిదిద్దుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. డిసెంబర్ 3న సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఆయన.. ఈ సందర్భంగా పలు కీలక ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. వీటిలో రింగురోడ్డు నిర్మాణం, స్టేడియం అభివృద్ధి, కబడ్డీ అకాడమీ ఏర్పాటు ప్రధానమైనవి. అలాగే ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన ప్రాంతంగా.. ఉత్తర తెలంగాణ కోనసీమగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. డిసెంబర్ 3వ తేదీన హుస్నాబాద్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో.. మంత్రి పొన్నం ప్రభాకర్ సభా స్థలిని పరిశీలించి.. అధికారులకు ఏర్పాట్లపై పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన ఆయన.. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారుసీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అంతేకాకుండా.. హుస్నాబాద్ సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన పలు ముఖ్యమైన ప్రాజెక్టులను సీఎం ముందు ఉంచనున్నట్లు పేర్కొన్నారు. దీనిలో ముఖ్యంగా.. హుస్నాబాద్‌లో ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు రింగురోడ్డు నిర్మాణం, పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా తాగునీటి సౌకర్యం మెరుగుదలపై సీఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తామని మంత్రి తెలిపారు. నియోజకవర్గ యువతను ప్రోత్సహించేందుకు స్టేడియం అభివృద్ధి , కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయనున్నారు. పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం కోసం డిగ్రీ కాలేజీ సమీపంలోని స్థలంలో పార్క్‌ను, అలాగే మార్కెట్ యార్డ్, కాటన్ మార్కెట్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రిని కోరనున్నారు. సీఎం పర్యటన సందర్భంగా కొన్ని సంక్షేమ పథకాల అమలును కూడా మంత్రి వెల్లడించారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళా సంఘాలకు ప్రత్యేకంగా బస్సులను పంపిణీ చేయనున్నారు. ఇది మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతుంది. పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో వారికి సైకిళ్లను పంపిణీ చేస్తామన్నారు. హైదరాబాద్ నుంచి హుస్నాబాద్‌కు మెరుగైన ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ఎక్స్‌ప్రెస్ బస్సుల సేవలను త్వరలో ప్రారంభిస్తామని మంత్రి ప్రకటించారు. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## భారం కానున్న విలీనం

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల చాలా కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ అభివృద్ధిపై దృష్టి పెట్టిన రేవంత్ సర్కార్.. తాజాగా నవంబర్ 25న నిర్వహించిన కేబినెట్ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ సమీపంలోని మున్సిపాలిటీలు, గ్రామాలను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అయితే దీనిపై ప్రజలలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మెజారిటీ సానుకూలంగా ఉన్నా, ఆస్తి పన్ను పెరుగుదల, నిధి ఉపయోగం గురించి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

మణికొండ, నార్సింగి వంటి ప్రాంతాలు ఆస్తి పన్నుల ద్వారా బలమైన ఆదాయం సంపాదిస్తున్నాయి, అయితే జవహర్‌నగర్, జల్పల్లి, తుక్కుగూడలో ఆర్థిక సమస్యలు ఉన్నాయి. విలీనం తర్వాత మొత్తం నిధులను ఎలా పంపిణీ చేస్తారో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం స్థానిక అవసరాలకు ముందుతీసుకునేలా హామీ ఇవ్వాలని కోరుకుంటున్నారు. నగరానికి సమీపంలో ఉన్న వందల గ్రామాలను చేర్చినా, వాటి గ్రామీణ లక్షణాలను గుర్తించి అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలి. ప్రాంతాలవారీగా జనసాంద్రత భిన్నంగా ఉండడంతో మణికొండ, నార్సింగి వంటి దట్ట ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలి. పెద్దఅంబర్‌పేట్, ఘట్కేసర్ ప్రాంతాల్లో తక్కువ జనాభాకు సరిపడా వనరులు కేటాయించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇక జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన రాజకీయ, సామాజిక ఘర్షణలకు దారితీయవచ్చు. ఇవి సమర్థవంతంగా పరిష్కరించకపోతే విలీన ప్రక్రియ సమస్యలకు దారితీస్తుంది. సమతుల్య పరిపాలన కోసం అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలి. ప్రజలు ప్రయోజనాలను ఆశిస్తూ, స్థానిక అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చేలా పారదర్శకత కావాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర ప్రణాళిక అమలు చేస్తే బృహత్తర అభివృద్ధి సాధ్యమవుతుంది.

మరి వాటి సంగతేంటీ

ఒకప్పుడు హైదరాబాద్ ఒక స్థాయి వరకు ఉండేది. ఎప్పుడైతే ఔటర్ రింగ్ రోడ్డు అనేది అందుబాటులోకి వచ్చిందో.. అప్పుడే హైదరాబాదు రూపు రేఖలు మారిపోయాయి. కొత్త హైదరాబాద్ పుట్టుకొచ్చింది. శివారు ప్రాంతాలు విపరీతంగా అభివృద్ధి చెందడంతో హైదరాబాద్ నగరం మహానగరంగా విస్తరించింది. అప్పట్లో ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని పలు ప్రాంతాలను మునిసిపాలిటీలుగా రూపొందించారు. అయితే ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్



కార్పొరేషన్ ను మరింతగా విస్తరించే కార్యక్రమానికి రూపకల్పన చేసిందిహైదరాబాద్ నగర పరిధిలో ఉన్న పురపాలకాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సంస్థలో కలిపేసింది.. ప్రభుత్వ నిర్ణయంతో ఇన్ని రోజులపాటు పురపాలకాల పరిధిలో ఉన్న ప్రజలలో ఇప్పుడు సరికొత్త చర్చ మొదలైంది. వారికి లభించే ప్రయోజనాలు, ఎదురయ్యే నష్టాల గురించి చర్చించుకుంటున్నారు. హైదరాబాద్ పరిధిలో పురపాలకాలను విలీనం చేసిన క్రమంలో ఆస్తి పన్ను పెరుగుతుందా? చెల్లించే పనులు ఇతర ప్రాంతాలలో ఖర్చు చేస్తారా? అభివృద్ధి అనేది స్థిరంగా సాగుతుందా? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. ఉదాహరణకు ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న మణికొండ, నార్సింగి నగరపాలక సంస్థలకు ఆస్తి పన్ను విపరీతంగా వస్తుంది. తుక్కుగూడ, జల్ పల్లి, జవహర్ నగర్ ప్రాంతాలు సరైన ఆదాయం లేకుండా ఇబ్బంది పడుతున్నాయి. వీటన్నిటిని హైదరాబాదులో కలిపితే నిధులు ఎలా ఖర్చు చేస్తారు? అనే ప్రశ్న ప్రజల్లో వ్యక్తం అవుతుంది. హైదరాబాద్ నగరానికి దగ్గరగా ఉన్న గ్రామాలు ఇకపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అవుతాయి.. వాటిని నగర అభివృద్ధిలో భాగస్వామ్యం ఎలా చేస్తారు? ఒకవేళ చేస్తే ఏం పద్ధతి పాటిస్తారు? అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. గ్రామీణ వాతావరణం పట్టణ వాతావరణంతో పోల్చి చూస్తే భిన్నంగా ఉంటుంది. అలాంటప్పుడు విలీన గ్రామాలలో అభివృద్ధికి ప్రత్యేకమైన ప్రణాళిక ఉండాలి. హైదరాబాద్ నగరం అతి పెద్దది అయినప్పటికీ.. ప్రాంతాల ఆధారంగా జనసాంద్రత ఉంటుంది. ఉదాహరణకు పెద్ద అంబర్పేట్, తుక్కుగూడ, ఘట్కేసర్ ప్రాంతంలో జనసాంద్రత తక్కువగా ఉంటుంది. నార్సింగి, మణికొండ ప్రాంతాలలో జనసాంద్రత ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి అప్పుడు ఈ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేస్తున్నప్పుడు అధికారులు జనాభాను, ఇతర విషయాలను లెక్కలోకి తీసుకోవాల్సి ఉంటుంది. పునర్విభజన గతంలోనే అనేక అలజడులను సృష్టించింది. త్వరలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో కచ్చితంగా డివిజన్ల పునర్విభజన చేయాల్సి ఉంటుంది. అలాంటప్పుడు అధికారులు ఎలాంటి విధానాన్ని పాటిస్తారు.. వివాదాలు లేకుండా ఎలా పరిష్కరిస్తారు.. అనేక ప్రశ్నలకు సమాధానం లభించాల్సి ఉంది. మహా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆలోచన గొప్పగానే ఉన్నప్పటికీ.. దాని ఆచరణ సాధ్యమైతేనే ఆ నిర్ణయానికి సార్థకత లభిస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు.

## పిఠాపురంలో నిండా మునిగిన అధికారులు

పిఠాపురం మున్సిపాల్టీలో ఇంజనీరింగ్ అధికారులపై చర్యలకు ప్రభుత్వం ఆదేశం.. వైసీపీ నేతల మాటలు విని నిండా మునిగారా..? ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతి అధికారులపై చర్యలకు ఆదేశించింది ప్రభుత్వం.. గత వైసీపీ పాలనలో జరిగిన అవినీతిపై విచారణ చేసిన అధికారులకు అక్రమాల దోపిడీ బట్టబయలయ్యింది.. దీంట్లో భాగంగా కొందరు అధికారులపై చర్యలకు ఉపక్రమించారు ఉన్నతాధికారులు.. పిఠాపురం మున్సిపాలిటీలో గత పాలకులను నమ్మి పనిచేసిన పాపానికి కొంత మంది అధికారులు నిండా మునిగిపోయిన పరిస్తితి కనిపిస్తోంది.. పిఠాపురం మున్సిపాల్టీలో గతంలో ఇక్కడ పనిచే సిన ఇద్దరు డీఈలతోపాటు, ముగ్గురు ఏఈలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. విజిలెన్స్ అధి కారులు ఇచ్చిన నివేదికపై అక్రమాలకు పాల్పడ్డ అధికారులపై ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వైసీపీ హయాంలో జరిగిన పాపాలకు ఇప్పుడు అధికారులు బలవ్వడం స్థానికంగా సంచలనంగా మారింది. పిఠాపురం మున్సిపాలిటీలో అవినీతికి అంతే లేదని ఆరోపణలు వెల్లువెత్తాయి.. చేయని పనులకు బిల్లలు పెట్టుకుని దోపిడీ పర్వానికి పాల్పడ్డారని ప్రజలు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్న నాధులు లేని పరిస్థితి కనిపించింది.. వేయని తాగునీటి పైపులైను వేసినట్లుగా చూపించి బిల్లులు డ్రా చేయడం, వేయని రోడ్లు వేశామని బిల్లులు సృష్టించి కాజేయడం వంటి ఆరోపణలు ఇక్కడ పనిచేసిన అధికారులపై తీవ్రంగా ఉంది.. వైసీపీ పాలనలో పిఠాపురం మున్సిపాల్టీలో 14వ ఆర్థిక సంఘం నిధులకు సంబందించి జరిగిన అభివృద్ధి పనుల్లో సుమారు రూ.7 కోట్ల నిధులు గోల్‌మాల్ చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తగా ఆ ఆరోపణలు, ఫిర్యాదులు అన్నీ బుట్టదాఖలు అయ్యాయి. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక, పైగా పిఠాపురం ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ గెలిచాక అందరిలోనూ భయం మొదలయ్యింది.. పిఠాపురం పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి పేరిట అనేక అవకతవకలు జరిగినట్లు విజిలెన్స్ అధికారులు నిర్ధారించారు. వీటిలో ముఖ్యంగా జగ్గయ్యచెరువు కాలనీ, డ్రైవర్స్ కాలనీతోపాటు, మాధవపురం రోడ్డులోని మున్సిపాల్టీకి చెందిన ప్రాంతంలో జరిగిన పనుల్లో లోని భారీ అవకతవకలను విజిలెన్స్ అధికారుల కమిటీ గుర్తించింది. గుడ్డిగా పనులు చేసి, బిల్లులు మంజూరు చేసారని. అన్ని తెలిసి అధికారులు వ్యవహరించారని నిర్ధారించింది. ఏకంగా రూ.30 లక్షల నిధులకు అసలు పనులు జరగలేదని, అయినప్పటికీ ఆ నిధులను డ్రా చేసినట్లు తేల్చింది. వీటితోపాటు పనులు నాసిరకం, ఇష్టానుసారంగా నిధుల దుర్వినియోగం జరిగాయని విజిలెన్స్ లో స్పష్టం చేసింది. ఈ అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1339 ని విడుదల చేసింది. నివేదిక ఆధారంగా ప్రభుత్వం ఇంజనీరింగ్ అధికా రులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. పిఠాపురం మున్సిపాల్టీలో డీఈలుగా పనిచేసిన భవానీ శంకర్, ఎమ్.టి.హుస్సేన్ పాటు, ఏఈలుగా పనిచేసిన వంశీ అభిషేక్, నరసింహ రావు, రత్నవల్లిలపై ప్రభుత్వం చర్యలకు ఆదే శించింది.

# నాకో బ్యాడ్ హాబిట్ ఉంది!



దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా ఏం చేసినా సంచలనమే. 'అర్జున్ రెడ్డి' 'యానిమల్' చిత్రాలతో ఫిల్మ్‌మేకింగ్, స్టోరీ ప్రజెంటేషన్ పరంగా కొత్త ఒరవడిని సృష్టించారు. ఈ స్టార్ డైరెక్టర్ ప్రస్తుతం ప్రభాస్‌తో 'స్పిరిట్' చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ప్రభాస్ జన్మదినం సందర్భంగా ఆయన తాజా చిత్రాల సంగతులతో పాటు కొత్త పోస్టర్స్ అభిమానుల్ని అలరించాయి. సౌండ్‌స్టోరీ పేరుతో 'స్పిరిట్' చిత్రానికి సంబంధించిన ఓ ఆడియో క్లిప్‌ని రిలీజ్ చేశారు. ఇందులో కేవలం సంభాషణల ద్వారానే కథాంశం గురించి బేసిక్ డిటేయిల్స్ అందించే ప్రయత్నం చేశారు. ప్రభాస్, ప్రకాష్‌రాజ్ మధ్య చోటుచేసుకునే ఇంటెన్స్ డైలాగ్ వార్ గూజ్‌బంప్స్ తెప్పించేలా ఉంది. ఆడియో క్లిప్‌లోని సంభాషణలను బట్టి ఈ సినిమాలో ప్రభాస్ ఐపీఎస్ ఆఫీసర్ అని అర్థమవుతున్నది. అయితే ప్రవర్తన సరిగ్గా లేదనే కారణంతో రిమాండ్ ఖైదీగా జైలుకి వెళ్తాడు. అక్కడ సూపరింటెండెంట్‌గా ఉన్న ప్రకాష్‌రాజ్..ప్రభాస్‌ని ఖైదీ డ్రెస్‌ను ధరించమని ఆదేశిస్తాడు. అందుకు తిరస్కరించిన ప్రభాస్ 'డియర్ సూపరింటెండెంట్ సార్.. చిన్నప్పటి నుంచి నాకో చెడ్డ అలవాటు ఉంది. రైట్ ఫ్రమ్ మై చైల్డ్‌వుడ్.. ఐ హ్యావ్ ఏ బ్యాడ్ హాబిట్' అని చెప్పడం హైలైట్‌గా నిలిచింది. ఈ డైలాగ్‌ని బట్టి ప్రభాస్ క్యారెక్టర్ ధిక్కార స్వభావంతో ఉండబోతున్నదని అర్థమవుతున్నది. సినిమా గ్లింప్స్‌ని ఆడియో ద్వారా తెలియజేయడం ఇదే ప్రథమమని.. సరికొత్త ప్రయోగమిదని అంటున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ సరసన త్రిప్తి డిమ్రి కథానాయికగా నటిస్తున్నది. ఈ పాన్ ఇండియా చిత్రం త్వరలో సెట్స్‌మీదకు వెళ్లనుంది.




# శ్రీలంకలో 'పెద్ది' సందడి

రామ్‌చరణ్ తాజా చిత్రం 'పెద్ది' ఫస్ట్ గ్లింప్స్‌తోనే సినీ ప్రేమికుల్లో ఆసక్తినిరేకెత్తించింది. ఈ రూరల్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్‌చరణ్ మేకోవర్, ఆయన రగ్గడ్ లుక్స్ అభిమానుల్ని సర్‌ప్రైజ్ చేశాయి. 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటున్నది. తాజా షెడ్యూల్ కోసం చిత్రబృందం శ్రీలంకకు పయనమైంది. అక్కడ ఓ పాటతో పాటు కొన్ని కీలక ఘట్టాలను తెరకెక్కించబోతున్నారు. ఈ చిత్రంలో రామ్‌చరణ్ ఆటకూలీగా పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన జాన్వీకపూర్ సందడి చేయనుంది. ఏ.ఆర్.రెహమాన్ సంగీతం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. శివరాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి నిర్మాణం: వృద్ధి సినిమాస్, సమర్పణ: మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, రచన-దర్శకత్వం: బుచ్చిబాబు సానా.

# టిల్లుకి సూపర్ పవర్స్ వస్తే?



'తెలుసు కదా' సినిమాతో ఈ దీపావళికి గట్టిగానే సందడి చేశారు సిద్ధు జొన్నలగడ్డ. ప్రస్తుతం ఆయన చేస్తున్న సినిమా 'బ్యాడాస్' 'ఇఫ్ మిడిల్ ఫింగర్ వాజ్ ఏ మ్యాన్' అనేది ఉపశీర్షిక. ఈ బోల్డ్ టైటిల్ ఇప్పటికే చర్చనీయాంశమైంది. అయితే కథ చాలా బావుంటుందనీ, ఇది ఓ నటుడి ప్రయాణమనీ, ఇందులో తండ్రీకొడుకుల ఎమోషన్ అద్భుతంగా ఉంటుందని, ఈ టైటిల్ పెట్టడానికి బలమైన కారణమే ఉందని మేకర్స్ చెబుతున్నారు. సితార ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత సిద్ధూ చేయాల్సిన 'కోహినూర్' సినిమా ప్రస్తుతానికి పక్కకు జరగడంతో 'టిల్లూ క్యూబ్' ఇప్పుడు చర్చల్లోకి వచ్చింది. సిద్ధు జొన్నలగడ్డకు గుర్తింపు తెచ్చిన పాత్ర 'టిల్లు'. ప్రేక్షకులు కూడా ఆ పాత్రను బాగా ఇష్టపడ్డారు. అందుకే డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ చిత్రాలు బ్లాక్‌బస్టర్స్‌గా నిలిచాయి. సిద్ధు మళ్లీ 'టిల్లు' అవతారం ఎప్పుడు ఎత్తుతాడా?.. అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న నేపథ్యంలో 'బ్యాడాస్' తర్వాత 'టిల్లు క్యూబ్'ని పట్టాలెక్కించేందుకు సిద్ధు రెడీ అవుతున్నారు. దీనికి సంబంధించిన టీజర్ కూడా షూట్ చేశారని తెలుస్తోంది. టిల్లుకు సూపర్ పవర్స్ వస్తే ఎలా ఉంటుంది? అనే ఐడియాతో ఈ కథ తయారు చేశారట. ఈ ఏడాది చివర్లోగానీ, వచ్చే ఏడాది ప్రారంభంలో గానీ 'టిల్లు క్యూబ్' మొదలయ్యే అవకాశం ఉంది.



# సౌండ్ కంట్రోల్లో పెట్టుకో..

'సౌండ్ కంట్రోల్లో పెట్టుకో.. ఏ సౌండ్‌కి నవ్వుతానో.. ఏ సౌండ్‌కి నరుకుతానో నాకే తెలీదు కొడకా.. ఊహకు కూడా అందదూ ' శుక్రవారం విడుదలైన 'అఖండ2 : తాండవం' గ్లింప్స్‌లో బాలకృష్ణ చెప్పిన పవర్‌ఫుల్ డైలాగ్ ఇది. ఈ గ్లింప్స్ మొదలవ్వడమే యాక్షన్ మోడ్‌లో మొదలైంది. వందలాది రౌడీల మధ్య ఒక్కడే బాలయ్య నిలబడి ఉన్నాడు.. అందర్నీ ఒక్కడే ఒంటిచేత్తో మట్టికరిపిస్తున్నాడు. కట్ చేస్తే.. ఆ గూండా నాయకుడికి వార్నింగ్ ఇస్తూ పై డైలాగ్‌ని తనదైన ట్కస్టైల్‌లో ఎమోషనల్‌గా చెప్పేశారు బాలకృష్ణ. వార్నింగ్ ఇస్తుండగా.. వెనుక నుంచి గుర్రాలతో అటాక్ చేయబోగా.. సడెన్‌గా వెనక్కి తిరిగారు బాలయ్య.. అంతే.. గుర్రాలు బెదిరిపోయాయి.. అడుగడుగునా బోయపాటి శ్రీను మేకింగ్ ట్కస్టైల్ కొట్టొచ్చినట్టు ఈ గ్లింప్స్‌లో కనిపించింది. బాలకృష్ణ వ్యక్తిత్వానికీ, ప్రవర్తనకూ అద్దంపట్టేలా డైలాగులు రాయడం డైరెక్టర్ బోయపాటి శ్రీను ప్రత్యేకత. ఈ గ్లింప్స్‌లో బాలయ్య చెప్పిన డైలాగ్ అలాగే ఉంది. ఇక తమన్ అయితే.. ఆర్.ఆర్.తో చెలరేగిపోయారు. ఏదేమైనా సినిమాపై మరింత అంచనాలు పెంచేలా ఈ గ్లింప్స్‌ని రూపొందించారు. మరో విశేషమేంటంటే.. ఈ గ్లింప్స్‌లో బాలయ్య కనిపించింది 'అఖండ సికిందర్ అఘోరా'గా కాదు. సివిల్‌లో కనిపించారు. ఈ కొత్త గెటప్‌ని కూడా ఫ్యాన్స్‌కి నచ్చేలా పవర్‌ఫుల్‌గా డిజైన్ చేశారు బోయపాటి. ఇందులో కూడా బాలయ్య ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు ఈ గ్లింప్స్ చెప్పేసింది. ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న విడుదల కానున్నది.

# అడవి నేపథ్యంలో ప్రేమకథ



రోషన్ కనకాల, సాక్షి మడోల్కర్ జంటగా నటిస్తున్న చిత్రం 'మోగ్లీ'. సందీప్‌రాజ్ దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్, కృతిప్రసాద్ నిర్మిస్తున్నారు. అడవి నేపథ్యంలో సాగే యూనిక్ రొమాంటిక్ డ్రామా ఇది. డిసెంబర్ 12న ప్రేక్షకుల ముందుకురానుంది. శుక్రవారం ఈ సినిమా నుంచి 'సయ్యారే..' అనే తొలి గీతాన్ని ప్రముఖ సంగీత దర్శకులు యం.యం.కీరవాణి విడుదల చేశారు. కాలభైరవ ఈ పాటను స్వరపరిచారు. ఈ సందర్భంగా దర్శకుడు సందీప్‌రాజ్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో హృదయానికి హత్తుకునే భావోద్వేగాలతో పాటు చక్కటి వినోదం కూడా ఉంటుందని అన్నారు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ప్రేమకథా చిత్రమిదని నిర్మాత టీజీ విశ్వప్రసాద్ తెలిపారు. చంద్రబోస్ తన సాహిత్యంతో పాటకు ప్రాణం పోశారని, అందరు మెచ్చే వినూత్న కథాంశమిదని హీరో రోషన్ కనకాల తెలిపారు. బండి సరోజ్ కుమార్, హర్ష చెముడు తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: కాలభైరవ, రచన-దర్శకత్వం: సందీప్‌రాజ్.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.